

ట్రంప్ టెర్రర్



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అన్ని వర్గాలకు టెర్రర్ పుట్టిస్తూ హడలెత్తిస్తున్నారు. ఇప్పటికే అమెరికాలో విద్య, ఉపాధి కోసం వెళ్లిన వారు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అక్కడే చదువుకుని ఉద్యోగాలు చేద్దామన్న ఆశలపై ట్రంప్ నీళ్లు చల్లడంతో తీవ్ర ఆందోళనతో చాలా మంది తిరుగుముఖం పట్టారు. తాజాగా ట్రంప్ టారిఫ్ దెబ్బకు స్టాక్ మార్కెట్ వరుస పతనాలతో ఇన్వెస్టర్లు వందల కోట్లు నష్టపోయారు. పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్న ఆక్వా ఎగుమతులపై తీవ్ర దెబ్బ పడింది. ఫలితంగా రొయ్యల ధరలు పతనం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ట్రేడర్లు, ఏజెన్సీలు ధరలను భారీగా తగ్గించడంతో ఆందోళన మరింత పెరిగింది.



నరసాపురానికి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి ఏడాది క్రితం స్టాక్ మార్కెట్‌లో దఫదఫాలుగా రూ.10 లక్షలపైనే పెట్టుబడులు పెట్టాడు. మొదట్లో కొద్దిగా లాభాలు వచ్చాయి. ఎన్నికల్లో మళ్లీ మోదీ ప్రభుత్వం రావడంతో మార్కెట్ దూసుకుపోతుందని వచ్చిన లాభాలను బుక్ చేయలేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలతో స్టాక్ మార్కెట్ కుప్పకూలుతూ వస్తోంది. మొదటిసారి రూ.60 వేలు, శుక్ర, సోమవారాల్లో రూ.80 వేలు, సోమవారం మరో రూ.50 వేలు నష్టపోయాడు. అంటే మొత్తం లక్షా 90 వేలు నష్టపోయాడు.

నరసాపురానికే చెందిన మరో వ్యాపారి మార్కెట్‌లో రూ.2 కోట్లపైనే పెట్టుబడులు పెట్టాడు. గతంలో కొన్నిస్టాక్‌ల్లో భారీ లాభాలు వచ్చాయి. అవి ఇంకా పెరుగుతాయన్న నమ్మకంతో లాభాలను బుక్ చేసుకోలేదు. తాజాగా సోమవారం మార్కెట్ పతనంలో పెట్టిన పెట్టుబడుల్లో రూ.5 లక్షలకు పైనే ఆవిరైపోయింది.

భీమవరం ప్రాంతానికి చెందిన ఓ కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి పదవీ విరమణ తర్వాత వచ్చిన సొమ్మంతా మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాడు. దీర్ఘకాలంలో మంచి లాభాలు వస్తాయని ఆశపడ్డారు. ట్రంప్ దెబ్బకు పెట్టిన కోటి రూపాయల పెట్టుబడిలో ఇప్పటి వరకు రూ.15 లక్షలపైనే కరిగిపోయింది. సోమవారం ఒక్క రోజునే అతని పోర్టుపోలియోలో రూ.4 లక్షలపైనే నష్టం వచ్చింది.

బ్లాక్ మండే..

స్టాక్ మార్కెట్ భారీ పతనం.. ఉమ్మడి పశ్చిమలో రూ.100 కోట్ల వరకు నష్టం.. ఇన్వెస్టర్లు లబోదిబో

(నరసాపురం-ఆంధ్రజ్యోతి):

ట్రంప్ దెబ్బకు ఒకరు, ఇద్దరు కాదు.. వేలాది మంది స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు పెద్ద మొత్తంలో నష్టపోయారు. సోమవారం బ్లాక్ మండేగా మారింది. భారీగా పతనం కావడంతో ఉమ్మడి పశ్చిమలో 20 వేల మందికిపైగా మదుపుదారుల నష్టం రూ.100 కోట్లపైనే నష్టపోయి ఉంటారని అంచనా వేస్తున్నారు. గత ఏడాది సెప్టెంబరు నుంచి మార్కెట్లు పతనమవుతూ వస్తున్నాయి. ఇటీవల కొద్దిగా రికవరీ అవుతున్న సమయంలో ట్రంప్ టారిఫ్ దెబ్బకు ప్రపంచ దేశాలన్నీ - మిగతా 8లో..



ముదినేపల్లి ప్రాంతంలో రొయ్యల పట్టుబడులు

రొయ్య.. విలవిల

అమెరికా బూచి చూపించి రేట్లలో ట్రేడర్లు, ఏజెన్సీల కోతలు
భారీగా పతమైన రొయ్యల ధరలు.. లబోదిబోమంటున్నరైతులు
30 కౌంటు ధర రూ.410.. 40 కౌంటు రూ.350
ప్రకటించిన రేట్లకు, కొనే రేట్లకు పొంతన లేని వైనం

(ఆకివీడు రూరల్/ముదినేపల్లి-ఆంధ్రజ్యోతి):

అమెరికాకు ఎగుమతి చేసే ఆక్వా ఉత్పత్తులపై నిన్నటి వరకు మూడు నాలుగు నాలుగు శాతం సుంకం విధించేవారు. కాని, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ టారిఫ్‌లను ఒకేసారి 26 శాతానికి పెంచడంతో కలకలం రేపింది. పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల నుంచి ఆక్వా ఉత్పత్తులే అత్యధికంగా అమెరికాకే వెళతాయి. ఇది ఆక్వాపై పెను ప్రభావం చూపింది. ఇదే అదనుగా ట్రేడర్స్, ఏజెన్సీలు కొనుగోళ్లలో చేతివాటం మొదలు పెట్టాయి. 30, 40 కౌంటులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపించడం లేదు. అంతే కాకుండా అతి తక్కువ ధరకు కోట్ చేస్తున్నారు. ట్రంప్ ప్రకటనకు ముందు 30 కౌంటు ధర కేజీ రూ.470 ఉండగా, ప్రస్తుతం రూ.410కు కొనుగోలు చేస్తున్నారు. అంటే రూ.60 రూపాయలు పడిపోయింది. 40 కౌంటు ధర రూ.415 నుంచి రూ.350కు పడిపోయింది. 60, 70 కౌంటులు మాత్రమే కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. వంద కౌంట్ రొయ్యల ధరలు కేజీ ఒక్కింటికి రూ.250 నుంచి రూ.200కు పడిపోయింది. ఒక్కసారిగా రూ.50 తగ్గిపోవడంతో ఆక్వా రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. సుంకం పెరగక ముందు కొనుగోలు చేసి నిల్వ ఉంచిన రొయ్యలకు, వ్యాపారులు, ఎగుమతిదారులు తగ్గిన ధరల ప్రకారం సొమ్ము చెల్లిస్తామని చెబుదుతుండటం రైతులకు ఆందోళన కలిగిస్తున్నది.ఈ ధరలు మరింత తగ్గుతాయని ప్రచారం జరుగుతుండడంతో రైతులు ఆందోళనతో అయినకాడికి అమ్ముకోవడానికి సిద్ధమవుతున్నారు. ఉత్పత్తులు తక్కువ మొత్తంలో (టన్ను) ఉంటే కొనుగోలు చెయ్యడానికి ముందుకు రావడం లేదు.

ట్యాక్స్ టెన్షన్

అమెరికాకు చేసే ఎగుమతులలో రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి ఐదు స్థానాలలో ఉంది. ఇందులో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు మొదటి స్థానంలో ఉండడంతో ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూసేందుకు చర్యలు ప్రారంభించింది. అయితే ఈలోపే ట్రేడర్స్, ఏజెన్సీలు రైతులను అందిన కాడికి దోచుకుంటున్నాయి. వైరస్, వైట్‌కట్ వంటివాటితో ఇప్పటికే రైతులు నష్టపోయారు, విస్తీర్ణంలో తక్కువగా సాగవుతున్నప్పటికి ట్రేడర్స్ అవేమి చూడడం లేదు. అయిన కాడికి - మిగతా 8లో.



పాలకొల్లు మండలం పూలపల్లి వైజంక్షన్‌లో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న ఆక్వారైతులు

ఆక్వా రైతుల ఆగ్రహం..

పూలపల్లిలో మహాసభ.. రోడ్డుపై బైఠాయింపు
మూడు నియోజకవర్గాల్లో క్రాప్ హాలిడేకు తీర్మానం
ఆక్వారైతు సంఘం చైర్మన్ గాంధీభగవాన్‌రాజు

పాలకొల్లు రూరల్, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి):'ఆక్వా రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారు.రొయ్య పిల్లలు విక్రయించే హేచరీల నుంచి, మేత కంపెనీలు, కొనుగోలుదారుల వరకూ అందరూ సిండికేట్ అయి ముంచేస్తున్నారు' అని పాలకొల్లు జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం చైర్మెన్ గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు,పలువురు రైతులు తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం పూలపల్లిలో సోమ వారం ఆక్వా రైతుల మహాసభ ధర్నాలో వీరు మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 26 శాతం సుంకాన్ని అస్త్రంగా తీసుకొని కొనుగోలు కేంద్రాలు రైతుల నుంచి రొయ్యలను అడ్డగోలుగా తగ్గించి కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. అమెరికాలో 50 నుంచి 40 కౌంటు రొయ్యలకు మాత్రమే సుంకం విధిస్తే ఇక్కడ వేరే దేశాలకు వెళ్లే 100 కౌంటుకు ధర విపరీతంగా తగ్గించి కొంటున్నారని మండిపడ్డారు.మహా సభలో 'పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గాల్లో జూలై నుంచి సెప్టెంబరు వరకు క్రాప్ హాలిడేను పాటించాలని, కిలోకు రూ.250 గిట్టుబాటు ధర కల్పించేందుకు,ఆక్వా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుని వెళ్లేందుకు కార్యచరణ చేపట్టాలి' అని తీర్మానించారు. అనంతరం రైతులు పూలపల్లి వైజంక్షన్ సెంటర్ రోడ్డుపై బైఠాయించారు. పెన్మెత్స సత్యనారాయణరాజు, బోనం చినబాబు, కార్యదర్శి మేడిది జాన్ రాజు, రుద్రరాజు సత్యనారాయణ రాజు,గుంటూరి పెద్దిరాజు, కర్నేన గౌరు నాయుడు, అంగర వరప్రసాదు, మేకా ఫణీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ఆదాయంలో ప్రథమ స్థానం

» జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాస్



నూజివీడు, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ ఆదాయంలో రాష్ట్రస్థాయిలో ఏలూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినట్టు జిల్లా రిజిస్ట్రార్ కొమ్మినేని శ్రీనివాస్ తెలిపారు. నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'జిల్లా పరిధిలో 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.495.11 కోట్లు ఆదాయం లక్ష్యం కాగా ఇప్పటికే రూ.380 కోట్లు (70.05 శాతం) ఆదాయాన్ని సాధించాం. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 17.34 శాతం అభివృద్ధి రేటు సాధించడం ద్వారా రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలిచాం. నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో రూ.60 లక్షలు ఆదాయం లక్ష్యం కాగా ఇప్పటికే రూ.55.05 లక్షల ఆదాయాన్ని పొందడం ద్వారా 92 శాతం లక్ష్యం సాధించాం. 4.2 శాతంతో ఆదాయ అభివృద్ధి గణనీయంగా పెరిగింది. నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని త్వరలోనే మరో ప్రభుత్వ భవనంలోకి మారుస్తాం. రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో అవకతవకలను సహించేది లేదు' అన్నారు. నూజివీడు సబ్ రిజిస్ట్రార్ ఎ.రాఘవరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టెన్షన్ పడొద్దు



ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బీపీ బాధితులు అధికం

» మూడో స్థానంలో ఏలూరు, ఆరో స్థానంలో పశ్చిమ

» గుండె వ్యాధుల తీవ్రతలో 8 - 15

» కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో 15 - 20 స్థానాలు


» పది రకాల వ్యాధులపై రాష్ట్ర ప్రభుత్వం సర్వే.. వివరాలు వెల్లడించిన సీఎం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి):

ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య అధికంగానే వుంది. ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేసిన నివేదికలో తేలింది. ప్రభుత్వం ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జిల్లాను యూనిట్‌గా తీసుకుని పది రకాల వ్యాధులపై సర్వే చేపట్టింది. ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రధానంగా ఎదుర్కొంటున్న వ్యాధులకు మూలాలు, వాటి వెనుకవున్న కారణాలను గుర్తించింది. గుండె, కిడ్నీ, శ్వాస సంబంధిత వ్యాధుల నుంచి డయాబెటిస్, క్యాన్సర్ వంటి రోగాల వరకు ఏయే ప్రాంతంలో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయనే దానిపై పరిశోధన చేయగా సరికొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి.

వ్యాధుల్లో ఏలూరు ముందంజ

- **హైపర్‌టెన్షన్ :** రాష్ట్రంలో 18 ఏళ్లకుపై వయసున్న 2.15 కోట్ల మంది(52.43%)కి స్క్రీనింగ్ చేస్తే అందులో 19.78 లక్షల మందికి (9.2%) హైపర్ టెన్షన్ నమోదైంది. వీరిలో మహిళలే అధికం. ఇక రాష్ట్రంలో జిల్లాల వారీగా చూస్తే ఏలూరు జిల్లాలో 98,337 మందితో నాలుగో స్థానంలోను, పశ్చిమ గోదావరి జిల్లాలో 91,495 మందితో ఆరో స్థానంలో వుంది.
- **డయాబెటిస్ :** ఈ వ్యాధితో బాధపడుతున్న వారిలో పురుషులే అధికంగా వున్నారు. ఈ వ్యాధిగ్రస్తుల్లో ఏలూరు జిల్లా 54,765 మందితో ఏడో స్థానంలో ఉండగా, పశ్చిమ గోదావరి జిల్లా 49,886 మందితో పదో స్థానంలో వుంది.
- **డయాబెటిస్/హైపర్‌టెన్షన్ :** ఈ హైపర్‌టెన్షన్, డయాబెటిస్ రెండింటితో బాధపడుతున్న వారు లక్షా 29 వేల 729 మందితో ఏలూరు జిల్లా టాప్‌లో ఉండగా పశ్చిమ గోదావరి జిల్లా లక్షా 11 వేల 327 మందితో నాలుగో స్థానంలో వుంది.



- **గుండె సమస్య :** గుండె హృదయాంతర గోళ వ్యాధులతో ఏలూరు జిల్లాలో 12 వేల 678 మంది బాధపడుతూ ఎనిమిదో స్థానంలో నిలవగా, పశ్చిమ గోదావరి జిల్లా 9,955 మందితో 15వ స్థానంలో నిలిచింది.
- **కాలేయ వ్యాధులు :** కాలేయ సంబంధిత వ్యాధులతో ఏలూరు జిల్లాలో ఐదు వేల 106 మంది బాధపడుతూ తొమ్మిదో స్థానంలో నిలవగా, పశ్చిమ గోదావరి 787 మందితో 20వ స్థానంలో నిలిచింది.
- **నరాల వ్యాధులు :** నరాల సంబంధిత వ్యాధులతో ఏలూరు జిల్లాలో 4,027 మంది బాధపడుతూ 13వ స్థానంలో నిలవగా, పశ్చిమ గోదావరి 3,461 మందితో 20 స్థానంలో ఉంది.
- **కిడ్నీ వ్యాధిగ్రస్తులు :** ఏలూరు జిల్లాలో ఆరు వేల 819 మందితో 15వ స్థానంలో ఉండగా, పశ్చిమ గోదావరి 5,040 మందితో 20వ స్థానంలో నిలిచింది.
- **ఆస్తమా :** వాయు కాలుష్యం, స్మోకింగ్ వంటి కారణాల వల్ల ఆస్తమా, నిమోనియా (సీఓపీడీ)తో బాధపడుతున్న వారు ఏలూరు జిల్లాలో 1,287 మందితో 20వ స్థానంలో ఉండగా, పశ్చిమ గోదావరి 576 మందితో 25వ స్థానంలో నిలిచింది.

జూన్ నాటికి స్ర్కీనింగ్ పూర్తి

ఈ ఏడాది జూన్ నాటికి రాష్ట్రంలో అందరికీ స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించి పూర్తి సమాచారాన్ని సేకరించడంతోపాటు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటారు. ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్చుకోవడం ద్వారా రోగాల బారినపడే అవకాశాన్ని చాలా వరకు తగ్గించుకోవచ్చనని చెప్పడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. వంటలు, టీ, కాఫీల్లో ఉప్పు, పంచదారల వాడకం శ్రుతి మించడంతో ఎక్కువ మంది హైపర్ టెన్షన్, డయాబెటిస్, గుండె నొప్పి, లివర్, కిడ్నీలు చెడిపోవడం, ఊబకాయం వంటి వాటితో బాధపడుతున్నట్లు అధ్యయనాల్లో తేలింది.

అధికారితో..



ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్

జిల్లాలోని తూనికలు, కొలతల శాఖ పరిధిలో నిత్యావసర సరుకుల కొనుగోలు, తూకంలో తేడాలు, వస్తువులపై ఎక్స్‌పైరీ డేట్ తేడా ఉన్నా, పెట్రోల్ బంకుల్లో తక్కువ కొడుతున్నా, బంగారం తూకం, నాణ్యతల్లో తేడాలపై సంబంధిత అధికారి దృష్టికి తెచ్చేందుకు 9వ తేదీ బుధవారం ఉదయం 11-12 గంటల మధ్య 'ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్' నిర్వహించనుంది. వినియోగదారులు 92478 55290 నెంబరుకు ఫోన్ చేసి సమస్యలను వివరిస్తే.. తూనికలు, కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ బి.సాయిరామ్ చర్యలు తీసుకుంటారు.

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా శ్రీదేవి

గ్యాస్ భారం

■ లోపలి పేజీలో..

గాలి దుమారం..వడగండ్ల వాన

బుట్టాయగూడెం/జంగారెడ్డిగూడెం/చాట్రాయి/కామవరపుకోట/చింతలపూడి/లింగపాలెం/ముసునూరు ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఈదురు గాలులుతో కూడిన వడగళ్ల వాన కురిసింది. ఉదయం నుంచి వేడిగాలులతో జనం అల్లాడిపోగా ఒకసారిగా వాతావరణంలో మార్పులు వచ్చి వర్షం కురిసింది. బుట్టాయగూడెంలో మండలం కామవరం, పాత మోతుగూడెం, మోతుగూడెం కాలనీ, దొరమామిడి పైన అటవీ ప్రాంతాల్లోని కొండరెడ్డి గ్రామాల్లో వడగండ్ల వాన కురిసింది. గుబ్బల మంగమ్మ ఆలయం వద్ద జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన టెంట్లు, ఇతర అలంకరణలు ఈదురు గాలులకు ఎగిరి పోయాయి. ఇళ్ల నుంచి బయటకు రావడానికి వీలు లేకుండా వడగండ్లు పడ్డాయని కొండరెడ్లు తెలిపారు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో వడగండ్ల వాన పడింది. చాట్రాయి, ముసునూరు మండలాల్లో ఈదురు గాలులతో వర్షం బీభత్సాన్ని సృష్టించింది. వర్షానికి కల్లాలపై ఉన్న మొక్కజొన్న కండెలు తడిచిపోయాయని, మామిడి కాయలు నేలరాలాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముసునూరు మండలం



గుబ్బల మంగమ్మతల్లి ఆలయం వద్ద గాలులకు ఎగిరిపోయిన టెంట్లు

ముసునూరు మండలం లోపూడిలో నేలరాలిన మామిడికాయలు

కాట్రేనిపాడు, గోపవరం, చిల్లబోయినపల్లి, గోగులంపాడు తదితర గ్రామాల్లో విద్యుత్ స్థంభాలు విరిగిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కామవరపుకోట, చింతలపూడి, లింగపాలెం ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై చెట్ల కొమ్మలు పడడంతో రాకపోకలు స్తంభించాయి. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అకాల వర్షంతో జీడిమామిడి, మామిడి, మిర్చి, పొగాకు, మొక్క జొన్న పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఛత్రపతి విగ్రహావిష్కరణ



- ఉంగుటూరు మండలం ఉప్పాకపాడులో ఛత్రపతి శివాజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ కాంస్య విగ్రహాన్ని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలసి ఆవిష్కరించారు. హిందూ రాజ్య స్థాపనకు కృషి చేసిన ధైర్యశాలి శివాజీ అన్నారు.

■ లోపలి పేజీలో..

కాగుపాడు సర్పంచ్ సస్పెన్షన్

ఉంగుటూరు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి):ఉంగుటూరు మండలం కాగుపాడు సర్పంచ్ కడియాల సుదేష్ణపై నిధుల దుర్వినియోగం అభియోగాల నేపథ్యంలో సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సోమవారం ఉత్వర్వులు జారీచేశారు. ఈ విషయమై తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఉపసర్పంచి పొట్ల ఏడుకొండలును విధులు నిర్వర్తించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సీఎం పర్యటనపై సమీక్ష

నూజివీడు/నూజివీడు టౌన్/ఆగిరిపల్లి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : నూజివీడు నియోజకవర్గంలో ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉందని, వివిధ శాఖల అధికారులందరూ తమ శాఖలకు సంబంధించి అన్ని వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అధికారులతో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ సీఎం ఈనెల 11న నూజివీడు నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలతో పాటు, పీ-4 కార్యక్రమం, ప్రజావేదికలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉందన్నారు. స్వర్ణాంధ్ర - 2047 కార్యాచరణ ప్రణాళికలను, స్థానిక సమస్యల వివరాలు, ఆయా ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదికలు సిద్ధం చేయాలన్నారు. జేసీ ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, జడ్పీ సీఈవో భీమేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, డీపీవో అను రాధ, తదితరులు పాల్గొన్నారు.

- సీఎం పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్ తెలిపారు. ఆగిరిపల్లిలో సీఎం సభాస్థలి, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించామన్నారు. సీఎం సభకు సంబంధించి మూడు ప్రాంతాలలో స్థలాలను పరిశీలించామన్నారు. ఆగిరిపల్లిలో ఈనెల 11న ముఖ్యమంత్రి పర్యటనకు అధికార యంత్రాంగం, పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగిరిపల్లి శివారు చొప్పరమెట్ల మార్గంలో సభ జరగనుందని తెలిపారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నేటి మ్యాచ్‌లు

కోల్‌కతా x లఖ్‌నవూ — మ.3.30 నుంచి, వేదిక: కోల్‌కతా

పంజాబ్ x చెన్నై — రా.7.30 నుంచి, వేదిక: చండీగఢ్

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ఫ.తే	పా	నె.రరే
ఢిల్లీ	3	3	0	0	6	1.257
గుజరాత్	4	3	1	0	6	1.031
బెంగళూరు	4	3	1	0	6	1.015
పంజాబ్	3	2	1	0	4	0.074
కోల్‌కతా	4	2	2	0	4	0.070
లఖ్‌నవూ	4	2	2	0	4	0.048
రాజస్థాన్	4	2	2	0	4	-0.185
ముంబై	5	1	4	0	2	-0.010
చెన్నై	4	1	3	0	2	-0.891
హైదరాబాద్	5	1	4	0	2	-1.629

గమనిక: ఆ: ఆడినవి; గె: గెల్చినవి; ఓ: ఓడినవి; ఫ.తే: ఫలితం తేలనివి; పా: పాయింట్లు; నె.రరే: నెట్ రన్‌రేట్

ఆర్‌సీబీ.. హమ్మయ్య

ఆఖరి ఓవర్‌లో అద్భుతం
విరాట్, రజత్ హాఫ్ సెంచరీలు
పోరాడి ఓడిన ముంబై
రాణించిన తిలక్



ముంబై: ఐపీఎల్ అభిమానులకిది అదిరిపోయే మ్యాచ్. బ్యాటింగ్‌లో చెలరేగిన బెంగళూరు ప్రత్యర్థి ముంబై ముందు 222 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచినా.. ఆఖరి బంతి వరకూ ఉత్కంఠను రేకెత్తించింది. ఓ దశలో ముంబై ఓటమి లాంఛనమే అనిపించినా తిలక్ వర్మ (29 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 56), హార్దిక్ పాండ్యా (15 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 42)ల దంచుడు ఆర్‌సీబీలో గుబులు రేపింది. కానీ కీలక దశలో వారి వికెట్లు తీసి తిరిగి పోటీలోకి రావడంతో పాటు, చివరి ఓవర్‌లో స్పిన్నర్ క్రునాల్ (4/45) మూడు వికెట్లు పడగొట్టి ఆర్‌సీబీని గట్టెక్కించాడు. దీంతో సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో రజత్ సేన 12 పరుగుల తేడాతో నెగ్గింది. అలాగే వాంఖడేలో ఈ జట్టు పదేళ్ల తర్వాత గెలవడం మరో విశేషం. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్లకు 221 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ (42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 67), దేవ్‌దత్ (22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 37), రజత్ పటీదార్ (32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 64), జితేశ్ (19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 40 నాటౌట్) చెలరేగారు. హార్దిక్, బౌల్ట్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ముంబై 20 ఓవర్లలో 9 వికెట్లకు 209 పరుగులు చేసి ఓడింది. హాజెల్‌వుడ్, యశ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రజత్ పటీదార్ నిలిచాడు.

చివర్లో బోల్తా: భారీ ఛేదనలో ముంబై ఆరంభం నుంచే ఇబ్బందిపడింది. ఆర్‌సీబీ బౌలర్లు కట్టడి చేయడంతో ఓపెనర్లు రోహిత్ (17), రికెల్టన్ (17) తక్కువ స్కోర్లకే వెనుదిరిగారు. అటు విల్ జాక్స్ (22)తో కలిసి సూర్యకుమార్ (28) మూడో వికెట్‌కు 41 పరుగులు జోడించి ఆదుకునే ప్రయత్నం చేశాడు. అయితే సూర్య భారీ షాట్లు ఆడేందుకు కష్టపడ్డాడు. రెండు క్యాచ్ అవుట్స్ ప్రమాదం నుంచి తప్పించుకున్న తను చివరకు 12వ ఓవర్‌లో యశ్‌కు చిక్కాడు. అప్పటికి స్కోరు 99/4గా ఉండడంతో ఇక ముంబైకి భారీ ఓటమి ఖాయమనిపించింది. కానీ ఈ దశలో తిలక్, హార్దిక్ బ్యాట్లు ఝుళిపించి వణుకు పుట్టించారు. 13వ ఓవర్‌లో తిలక్ 6,4,4.. 14వ ఓవర్‌లో హార్దిక్ 6,4,6,4తో 39 పరుగులు రావడంతో మ్యాచ్ ముంబై వైపు తిరిగింది. అలాగే తిలక్ 16వ ఓవర్‌లో ఫిఫ్టీ పూర్తి చేశాడు. కానీ అంతా సవ్యంగా సాగుతున్న దశలో ముంబై వరుస ఓవర్లలో ఈ ఇద్దరి వికెట్లను కోల్పోయింది. సమీకరణం 6 బంతుల్లో 19 రన్స్‌కి చేరింది. అయితే క్రునాల్ ఆరు పరుగులే ఇచ్చి శాంట్నర్ (8), చాహర్ (0), నమన్ (11)ల వికెట్లు తీసి ఆర్‌సీబీని సంబరాల్లో ముంచాడు.

ఆరంభం నుంచే దంచుడు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌సీబీ జట్టు స్కోరు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఓపెనర్ విరాట్ అనూహ్యంగా ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగగా, దేవ్‌దత్, కెప్టెన్ రజత్, జితేశ్ కూడా అదరగొట్టడంతో బెంగళూరు భారీ స్కోరందుకుంది. చివరి ఐదు ఓవర్లలో జట్టు 70 పరుగులు సాధించింది. బుమ్రా ఒక్కడే కాస్త కట్టడి చేశాడు. అయితే తొలి ఓవర్ రెండో బంతికే ఓపెనర్ సాల్ట్ (4)ను పేసర్ బౌల్ట్ బౌల్డ్ చేసినా.. జట్టు ఆటలో మాత్రం జోరు తగ్గలేదు. ముంబైపై బెంగళూరు తమ అత్యధిక పవర్‌ప్లే స్కోరు (73/1)ను సాధించింది. పడిక్కళ్‌ను స్పిన్నర్ విఘ్నేష్ అవుట్ చేసి రెండో వికెట్‌కు 52 బంతుల్లోనే 91 పరుగుల భాగస్వామ్యానికి చెక్ పెట్టాడు. అనంతరం 10-13 ఓవర్ల మధ్య పరుగులు నెమ్మదించాయి. అయితే శాంట్నర్ ఓవర్‌లో 20 పరుగులు రావడంతో తిరిగి లయ అందుకుంది. తర్వాతి ఓవర్‌లోనే విరాట్, లివింగ్‌స్టోన్ (0)లను హార్దిక్ అవుట్ చేశాడు. కానీ డెత్ ఓవర్లలో పటీదార్‌కు జితేశ్ జత కలవడంతో ముంబై బౌలర్లు గతి తప్పారు. 16వ ఓవర్‌లో జితేశ్ 4,6 రజత్ 4తో బౌల్ట్ 18 రన్స్ సమర్పించుకున్నాడు. ఇక ఆ తర్వాత పటీదార్ 6,6,4తో 25 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. హార్దిక్ వేసిన ఈ 17వ ఓవర్‌లో ఏకంగా 23 రన్స్ వచ్చాయి. 19వ ఓవర్‌లో జితేశ్ రెండు సిక్సర్లతో స్కోరు 200 దాటగా రజత్ వికెట్‌ను కోల్పోయింది. వీరి మధ్య ఐదో వికెట్‌కు 69 పరుగులు జత చేరాయి. చివరి ఓవర్‌లో బుమ్రా 8 పరుగులే ఇచ్చి కాస్త ఊరటనిచ్చాడు.

స్కోరుబోర్డు

బెంగళూరు: సాల్ట్ (బి) బౌల్ట్ 4; విరాట్ (సి) నమన్ (బి) హార్దిక్ 67; పడిక్కళ్ (సి) జాక్స్ (బి) విఘ్నేష్ 37; పటీదార్ (సి) రికెల్టన్ (బి) బౌల్ట్ 64; లివింగ్‌స్టోన్ (సి) బుమ్రా (బి) హార్దిక్ 0; జితేశ్ (నాటౌట్) 40; డేవిడ్ (నాటౌట్) 1; **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 20 ఓవర్లలో 221/5. వికెట్ల పతనం:** 1-4, 2-95, 3-143, 4-144, 5-213; **బౌలింగ్:** బౌల్ట్ 4-0-57-2; దీపక్ 2-0-29-0; బుమ్రా 4-0-29-0; జాక్స్ 1-0-10-0; శాంట్నర్ 4-0-40-0; హార్దిక్ 4-0-45-2; విఘ్నేష్ 1-0-10-1.

ముంబై: రోహిత్ (బి) యశ్ దయాల్ 17, రికెల్టన్ (ఎల్బీ) హాజెల్‌వుడ్ 17, విల్ జాక్స్ (సి) కోహ్లీ (బి) క్రునాల్ 22, సూర్యకుమార్ (సి) లివింగ్‌స్టోన్ (బి) యశ్ దయాల్ 28, తిలక్ వర్మ (సి) సాల్ట్ (బి) భువనేశ్వర్ 56, హార్దిక్ (సి) లివింగ్‌స్టోన్ (బి) హాజెల్‌వుడ్ 42, నమన్ ధిర్ (సి)యశ్ దయాల్ (బి) క్రునాల్ 11, శాంట్నర్ (సి) టిమ్ డేవిడ్ (బి) క్రునాల్ 8, దీపక్ చాహర్ (సి) టిమ్ డేవిడ్ (బి) క్రునాల్ 0, బౌల్ట్ (నాటౌట్) 1, బుమ్రా (నాటౌట్) 0, **ఎక్స్‌ట్రాలు 7 ; మొత్తం 20 ఓవర్లలో 209/9 ; వికెట్లపతనం :** 1-21, 2-38, 3-79, 4-99, 5-188, 6-194, 7-203, 8-203, 9/209 ; **బౌలింగ్:** భువనేశ్వర్ 4-0-48-1, యశ్ దయాల్ 4-0-46-2, హాజెల్‌వుడ్ 4-0-37-2, సుయాష్ శర్మ 4-0-32-0, క్రునాల్ 4-0-45-4.

2019 తర్వాత టీ20ల్లో తన ఫాస్టెస్ట్ (29 బంతుల్లో) హాఫ్ సెంచరీ చేసిన విరాట్ కోహ్లీ. అలాగే ఈ ఫార్మాట్‌లో 13 వేల రన్స్ పూర్తి చేసిన ఐదో బ్యాటర్ అయ్యాడు.

1 ఐపీఎల్‌లో ఎక్కువ వికెట్లు (184) తీసిన పేసర్‌గా భువనేశ్వర్. బ్రావో (183)ను అధిగమించాడు.

2 వాంఖడేలో ఆర్‌సీబీకిది రెండో అత్యధిక స్కోరు (221/5). 2015లో 235/1 రన్స్ చేసింది.





నాన్నంటే.. ఎంతో భయం!

న్యూఢిల్లీ: చిన్నప్పుడు తనకు నాన్న పాన్ సింగ్ అంటే ఎంతో భయమనే విషయాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో మహేంద్ర సింగ్ ధోనీ బయటపెట్టాడు. ఆయన వల్లే ఎంతో క్రమశిక్షణతో కూడిన జీవితం అలవాటైందని తెలిపాడు. తన కెరీర్‌ను తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పాడు. 'నాన్న ఎంతో కఠినంగా ఉండేవారు. కానీ, ఎన్నడూ కోప్పడలేదు. ఎప్పుడూ సమయపాలన పాటించేవారు. అది నాకు కూడా అలవడిందని తెలిపాడు. తన తండ్రి వల్లే జీవితంలో ఎప్పుడూ అభద్రతా భావానికి గురికాలేదన్నాడు.



మనోళ్లు మురిపిస్తారా?


బరిలో సింధు, సేన్, ప్రణయ్

నేటినుంచి బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్

నింగ్బో (చైనా): ఇటీవలి కాలంలో జరిగిన అన్ని ప్రధాన టోర్నీలలో భారత షట్లర్లు తీవ్రంగా నిరాశ పరిచారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఇక్కడ ప్రారంభమయ్యే ప్రతిష్ఠాత్మక ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మనోళ్లు ఎలా రాణిస్తారోనన్న ఉత్కంఠ ఏర్పడింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్, హెచ్‌ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్ బరిలోకి దిగుతున్నారు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, మాళవిక బన్సోడ్, అనుపమా ఉపాధ్యాయ, ఆకర్షి కశ్యప్ తలపడుతున్నారు. మహిళల డబుల్స్‌లో గాయత్రీ గోపీచంద్/ట్రీసా జాలీ ద్వయం, పురుషుల్లో సాత్విక్/చిరాగ్ జంట టోర్నమెంట్‌లో పాల్గొనడంలేదు. తొలి రౌండ్‌లో తైపీకి చెందిన లీ చియాతో లక్ష్యసేన్ తలపడతాడు. గువాంగ్ జు (చైనా)తో ప్రణయ్, కంటపాన్ (ఇండోనేసియా)తో రజావత్, క్వాలిఫయర్‌తో కిరణ్ జార్జ్ మొదటి రౌండ్‌లో అమీతుమీ తేల్చుకుంటారు. మహిళల సింగిల్స్‌లో..ప్రపంచ 17వ ర్యాంకర్ సింధు-ఎస్తేర్ నురుమి (ఇండోనేసియా)తో టోర్నీని ప్రారంభిస్తుంది. ప్రపంచ మాజీ చాంపియన్ రచనోక్ ఇంటనాన్‌ను అనుపమ, చైనా షట్లర్ ఫాంగ్‌ను మాళవిక, రెండో సీడ్ యా హాన్ (చైనా)ను ఆకర్షి ఢీకొంటారు. మహిళల డబుల్స్‌లో ప్రియ/శ్రుతి జంట-తైపీ జోడీ యున్ సంగ్/చీన్ యుతో తలపడతారు. పురుషుల డబుల్స్‌లో హరిహరన్/రూబన్ కుమార్, మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్/రుత్వికా శివాని, సతీష్ కరుణాకరన్/ఆద్య, ధ్రువ్ కపిల/తనీషా క్రాస్టో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

నర్మదకు ఆరో స్థానం

బ్యూనస్ ఎయిర్స్ (అర్జెంటీనా): ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్‌లో సోమవారం భారత షూటర్లు నిరాశపర్చారు. సోమవారం జరిగిన మహిళల 10 మీ. ఎయిర్ రైఫిల్ ఫైనల్లో నర్మద నితిన్ 166.3 పాయింట్లతో ఆరో స్థానంలో, సోనమ్ ఉత్తమ్ 124.4 పాయింట్లతో ఎనిమిది స్థానంలో నిలిచారు. జిఫి వాంగ్ (చైనా) స్వర్ణం నెగ్గగా.. యుంజీ కవ్వాన్ (కొరియా) రజతం, ఆడ్రే గొగ్నియాత్ (స్విట్జర్లాండ్) కాంస్యం దక్కించుకొన్నారు. అంతకుముందు జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో నర్మద ఆరో స్థానం, సోనమ్ తొమ్మిదో స్థానంతో ఫైనల్‌కు అర్హత సాధించారు.



ఇంగ్లండ్ వన్డే, టీ20 కెప్టెన్‌గా బ్రూక్

లండన్: ఇంగ్లండ్‌క్రికెట్ పరిమిత ఓవర్ల ఫార్మాట్లకు ఇక నుంచి హ్యారీ బ్రూక్ సారథ్యం వహించనున్నాడు. ఈ మేరకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) అధికారిక ప్రకటన చేసింది. చాంపియన్స్ ట్రోఫీలో జట్టు పేలవ ప్రదర్శన కారణంగా జోస్ బట్లర్ కెప్టెన్సీ నుంచి వైదొలిగాడు. ఈనేపథ్యంలో వైస్ కెప్టెన్‌గా ఉన్న 26 ఏళ్ల బ్రూక్‌కు వన్డే, టీ20 జట్ల పగ్గాలు అప్పగించారు. టెస్టు కెప్టెన్ స్టోక్స్‌కే పరిమిత ఓవర్ల కెప్టెన్సీని అప్పగిస్తారనే కామెంట్స్ వినిపించినా.. ఈసీబీ బ్రూక్ వైపు మొగ్గు చూపింది. 2022లో అరంగేట్రం చేసిన బ్రూక్ ఇంగ్లండ్ తరఫున మూడు ఫార్మాట్లలోనూ ఆడుతున్నాడు.

ఇషాంత్‌కు జరిమానా

హైదరాబాద్: గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. అంతేకాకుండా ఓ డీమెరిట్ పాయింట్ కూడా అతడి ఖాతాలో చేరింది. ఆదివారం సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాంత్ ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 2.2 రూల్‌ను అతిక్రమించినట్టు తేలింది. క్రికెట్ సామగ్రి, జెర్సీ, మైదానంలోని వస్తువులను అగౌరవపర్చడం దీనికిందికి వస్తుంది. రెఫరీ శ్రీనాథ్ విధించిన ఈ జరిమానాను ఇషాంత్ అంగీకరించాడు.

టాంజానియా చరిత్ర

తొలిసారి అండర్-19 వరల్డ్‌కప్‌నకు అర్హత



న్యూఢిల్లీ: ఆఫ్రికా క్రికెట్ జట్టు టాంజానియా చరిత్ర సృష్టించింది. తొలిసారి అండర్-19 వరల్డ్‌కప్‌నకు అర్హత సాధించింది. నైజీరియాలో జరిగిన అండర్-19 వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్‌లో ఆరు జట్ల రౌండ్ రాబిన్ లీగ్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ టాంజానియా విజయాలు సాధించింది. ఈ క్రమంలో 2026లో జరిగే జూనియర్ వరల్డ్‌కప్‌నకు అర్హత సాధించిన 12వ జట్టుగా టాంజానియా నిలిచింది. 16 జట్ల టోర్నీలో ఆతిథ్య జట్టుగా జింబాబ్వేతోపాటు గత టోర్నీలో మెరుగైన ప్రదర్శన చేసిన 10 జట్లు నేరుగా క్వాలిఫై అయ్యాయి. ఆసియా, ఈస్ట్ ఆసియా పసిఫిక్, ఐరోపా, అమెరికా రీజియన్ల నుంచి ఒక్కో జట్టు అర్హత సాధించాల్సి ఉంది.

గుట్టుగా వ్యాధుల విస్తరణ

లక్షణాలు లేకుండా పెరుగుతున్న జబ్బులు
దీర్ఘకాల వ్యాధులతో జీవిస్తున్న లక్షలాది మంది
దేశవ్యాప్తంగా పెరుగుతున్న బీపీ, షుగర్, ఫ్యాటీలివర్
అపోలో 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025' నివేదికలో వెల్లడి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): అధిక రక్తపోటు.. పైకి ఏ లక్షణమూ కనిపించదు! లోలోపలే శరీరానికి తీరని నష్టం చేస్తుంది!! మధుమేహం.. అధికంగా దాహం వేయడం, ఎక్కువసార్లు మూత్రవిసర్జనకు వెళ్లాల్సి రావడం వంటి లక్షణాలున్నా చాలామంది పట్టించుకోరు!! ఈ రెండింటికీ తోడు.. ఇటీవలికాలంలో బాగా పెరుగుతున్న ఫ్యాటీ లివర్!! పరీక్ష చేస్తే కానీ బయటపడని ఈ జీవనశైలి రుగ్మతలు తమకు ఉన్నాయన్న విషయం కూడా తెలియకుండానే దేశవ్యాప్తంగా లక్షలాది మంది కాలం గడిపేస్తున్నట్టు అపోలో ఆస్పత్రి సోమవారం విడుదల చేసిన 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025' నివేదికలో వెల్లడైంది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న అపోలో ఆస్పత్రుల్లో 25 లక్షలమందికిపైగా వ్యక్తులకు చేసిన ఆరోగ్య పరీక్షల ఆధారంగా రూపొందించిన నివేదిక ఇది.

దేశవ్యాప్త గణాంకాలు..

దేశవ్యాప్తంగా 4.5 లక్షల మందికి బీపీ పరీక్ష చేయగా.. వారిలో 26% మంది హైపర్ టెన్షన్‌తో బాధపడుతున్నట్టు తేలింది. అలాగే.. 23% మంది మధుమేహంతో, 65 శాతం మంది ఫ్యాటీలివర్‌తో, 46 శాతం మంది అథెరోస్క్లెరోసిస్ (రక్తనాళాల్లో కాల్షియం పేరుకుపోయే) సమస్యతో బాధపడుతున్నట్టు అపోలో నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా.. ఫ్యాటీలివర్ బారిన పడినవారిలో 85 శాతం మందికి అసలు మద్యపానం అలవాటే లేదని.. అథెరోస్క్లెరోసిస్ బాధితుల్లో 2.5 శాతం మంది 40 ఏళ్లలోపువారే కావడం ఆందోళనకరమని నివేదిక పేర్కొంది. అలాగే.. రుతుక్రమం ఆగిపోయిన తర్వాత మహిళలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్టు నివేదిక ఆందోళన వెలిబుచ్చింది. అపోలో పరీక్షలు చేసినవారిలో మెనోపాజ్‌కు ముందు మధుమేహం బారిన పడినవారు 14% ఉంటే.. మెనోపాజ్ తర్వాత ఆ సంఖ్య 40 శాతానికి చేరిందని పేర్కొంది. బాలల్లోనూ, యువతలోనూ పెరుగుతున్న ఊబకాయంపై ఆ నివేదిక ఆవేదన వ్యక్తం చేసింది. ప్రాథమిక పాఠశాలల పిల్లల్లో 8 శాతం మంది, కాలేజీ విద్యార్థులు 28 శాతం మంది ఊబకాయంతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. మరింత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే.. యువతలో 19 శాతం మందిలో ముందస్తు రక్తపోటు (ప్రీహైపర్‌టెన్షన్) సమస్య కనిపించడం. పౌష్టికాహార లోపం, శారీరక శ్రమ లేకపోవడం, యువతలో ఒత్తిడి పెరిగిపోవడం ఈ సమస్యకు కారణంగా భావిస్తున్నారు. ఇక.. దేశవ్యాప్తంగా 53 వేల మందికి నిద్ర రుగ్మతలకు సంబంధించిన పరీక్షలు చేయగా వారిలో 24 శాతం మంది అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఏప్నియాతో బాధపడుతున్నట్టు తేలింది. అలాగే.. రక్తహీనత సమస్యతో 45% మంది మహిళలు, 26% మంది పురుషులు బాధపడుతుండగా.. విటమిన్ డి లోపం స్త్రీ, పురుషుల్లో వరుసగా 77%, 82 శాతంగా ఉంది. విటమిన్ బి12 లోపం 38 శాతం మంది పురుషులు, 27 శాతం మంది మహిళల్లో ఉన్నట్టు తేలింది. 40 ఏళ్లలోపు వారిలో ఈ లోపం మరింత స్పష్టంగా కనిపించింది. బి12 లోపం ఉన్నవారు వైద్యులను సంప్రదించి, దాన్ని సరిచేసుకోకపోతే.. పలు ఆరోగ్యసమస్యల బారినపడే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. అదే సమయంలో.. ముందస్తు వైద్యపరీక్షలు చేయించుకుని అనారోగ్య సమస్యలను గుర్తించి, వైద్యుల సలహా సూచనలను పాటించిన 59 శాతం మందిలో హెచ్‌బీఏ1సీ (గడిచిన 2-3 నెలల సగటు షుగర్ లెవల్స్) స్థాయిలు తగ్గాయని, 51 శాతం మందికి అధిక రక్తపోటు స్థాయిలు తగ్గాయని నివేదికలో తేలింది.

ప్రివెంటివ్ హెల్త్‌కేర్‌పై దృష్టిపెట్టాలి

బీపీ, షుగర్, ఫ్యాటీ లివర్ వంటి సమస్యలున్నా.. వాటి లక్షణాలు కనిపించకపోవడం వల్ల చాలా మంది వైద్యపరీక్షలు చేయించుకోవట్లేదని, అలా కాకుండా ముందుగా పరీక్షలు చేయించుకుంటే వీటిలో చాలా జబ్బులు వచ్చే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించవచ్చని నివేదిక సూచించింది. నివేదికలోని అంశాలపై అపోలో ఆస్పత్రుల చైర్మన్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. ప్రివెంటివ్ హెల్త్‌కేర్ అంటే భవిష్యత్‌లో నిర్ణయం తీసుకునే అంశం కాదని, ప్రస్తుతం దేశ శ్రేయస్సుకు అదే మూలస్తంభం అని ఆయన అభిప్రాయపడ్డారు. మద్యం సేవించకపోయినా ఫ్యాటీ లివర్ వ్యాధి రావడం.. కొత్త రోగనిర్ధారణ పరీక్షల అవసరాన్ని తెలియజేస్తోందని, సంప్రదాయ స్క్రీనింగ్ పరీక్షలు ఇక ఎంతమాత్రం సరిపోవని అపోలో ఆస్పత్రుల ఎండీ సునీతా రెడ్డి అన్నారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★



శక్తిమంతమైన లుక్‌లో...

అశ్విన్‌బాబు హీరోగా ఎం.ఆర్.కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'వచ్చినవాడు గౌతమ్'. టి.గణపతి రెడ్డి నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అభినయ, రియా సుమన్, ఆయేషా ఖాన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి అశ్విన్‌బాబు లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇందులో ఆయన పాత్ర శక్తిమంతంగా ఉన్నట్లు తెలుస్తోంది. మెడికల్ యాక్షన్ మిస్టరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రం త్వరలోనే విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎడిటర్: ఎం.ఆర్.వర్మ, డీఓపీ: ఎం.ఎన్.బాల్‌రెడ్డి, సంగీతం: గౌరహరి.

గోదారి అందాల నడుమ..



విక్టరీ వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంలో 'గోదారి గట్టుపైన' పాట ఎంత పాపులర్ అయిందో చెప్పనక్కర్లేదు. ఆ పాటలోని మొదటి పదాన్ని తమ సినిమాకు టైటిల్‌గా నిర్ణయించింది రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ సంస్థ. 'గోదారి గట్టుపైన' పేరుతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్నారు. సుభాష్‌చంద్ర దర్శకుడు. నిధి ప్రదీప్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. 'ఒక చల్లని సాయంత్రం వేళ ప్రశాంతమైన గోదావరి ఒడ్డున మీ స్నేహితులతో కూర్చుని సమయం గడపడం ఎంత ప్రశాంతంగా ఉంటుందో.. మా సినిమా కూడా అంతే ప్రశాంతంగా ఉంటుంది. అందమైన భావోద్వేగాలతో ఉంటుంది. గోదావరి జిల్లాలు వేల్పూరు, రేలంగి, భీమవరం నేపథ్యంలో రూపుదిద్దుకుంటోంది. పశ్చిమ గోదావరి ప్రాంతంలోని సుందరమైన ప్రకృతి దృశ్యాలు ప్రేక్షకులకు కనువిందు చేస్తాయి' అని దర్శకుడు చెప్పారు. రాజీవ్ కనకాల, లైలా, దేవీ ప్రసాద్, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కాసిరెడ్డి, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అభినవ్ రావు ఈ చిత్రానికి నిర్మాత.




ముచ్చటగా బంధాలే!

విజయశాంతి, కల్యాణ్‌రామ్ తల్లీకొడుకులుగా నటిస్తున్న 'అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రం ఈ నెల 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో వీరిద్దరి పాత్రలు చాలా కీలకం. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బులుసు నిర్మించారు. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. సెకండ్ సింగిల్ 'ముచ్చటగా బంధాలే' ను బుధవారం చిత్తూరులోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో విడుదల చేయనున్నారు. తల్లీకొడుకుల అనుబంధాన్ని అద్భుతంగా వివరించే పాట ఇది. ఇటీవలె సినిమా ప్రమోషన్స్ ప్రారంభించారు. శ్రీరామనవమి సందర్భంగా చేసిన స్పెషల్ ఇంటర్వ్యూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, పృథ్వీరాజ్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతాన్ని అందించారు. రామ్‌ప్రసాద్ ఛాయాగ్రాహకుడు.



షారుఖ్‌తో మళ్లీ..



షారుఖ్ ఖాన్ కొత్త చిత్రం 'కింగ్' గురించి వినిపిస్తున్న ఒక కొత్త వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. షారుఖ్, ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రలు పోషించే ఈ చిత్రంలో ఓ ప్రత్యేక పాత్రను దీపిక పదుకోన్ పోషించనున్నారట. ఇందులో ప్రత్యేకత ఏముంది అంటారా.. సుహానాకు ఆమెకు తల్లిగా నటించడం ప్రత్యేకతేగా మరి. షారుఖ్, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ఆ పాత్ర ప్రాధాన్యం గురించి దీపికకు చెప్పి ఆమెను ఒప్పించారట. షారుఖ్ చిత్రంలో దీపిక మళ్లీ నటిస్తున్నందుకు ఆమె అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు కానీ ఇందులో ఆమెది తల్లి పాత్ర అని తెలియగానే నీరస పడిపోతున్నారు. ఎందుకంటే.. 'దీపికకు 39 ఏళ్లు, సుహానాకు 24 ఏళ్లు. వీరిద్దరికి పదిహేనేళ్ల ఏజ్ గ్యాపే ఉంది కనుక తల్లీకూతుళ్లుగా కంటే అక్కా చెల్లెళ్లుగా చూపిస్తే బాగుంటుంది.. ఆలోచించండి ఖాన్ సాబ్ అని అభిమానులు అభ్యర్థిస్తున్నారట.

ఎక్స్‌లోకి రీ ఎంట్రీ

నటి సమంత సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చారు. ఈ సందర్భంగా తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా పిక్చర్స్‌పై ఆమె నిర్మించిన తొలి చిత్రం 'శుభం' టీజర్‌ను అభిమానులతో పంచుకున్నారు. 'పెద్ద కలలతో మా టీమ్ చేసిన చిన్ని ప్రయత్నమిది.. ఎంతో ప్రేమతో చేసిన ఈ చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని పేర్కొన్నారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రీగుల దర్శకత్వం వహించిన ఈ చిత్ర టీజర్ ఇటీవలే విడుదలైంది. త్వరలోనే రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. కాగా, 2012లో ఎక్స్(అప్పట్లో ట్విట్టర్) ఖాతాను ప్రారంభించారు సమంత. ఇటీవలె అందులో పెట్టిన అన్ని పోస్టులను తొలగించారు. అప్పటినుంచి ఎక్కువగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ ద్వారా తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్ వ్యక్తిగత విషయాలు, ఫొటోలు షేర్ చేస్తున్నారు. ఇప్పుడీ చిత్రాన్ని ప్రమోట్ చేయడానికి ఆమె ఎక్స్ ఖాతాను తిరిగి ఉపయోగించడంతో నెటిజన్లు ఖుషీ అవుతున్నారు. ఆమెను స్వాగతిస్తూ పోస్టులు పెడుతున్నారు.

ఏకే వస్తున్నాడు..



తమిళ హీరో అజిత్‌కుమార్ నటించిన చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. 'మార్క్ ఆంటోని' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. త్రిష కృష్ణన్ కథానాయికగా నటించారు. షాయాజీ షిండే, జాకీ ష్రాఫ్, ప్రభు, సునీల్, అర్జున్‌దాస్, సిమ్రాన్, ప్రియాప్రకాశ్ వారియర్ కీలక పాత్రలు పోషించారు. ఈనెల 10న సినిమా విడుదలవుతోంది. తాజాగా, ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. 'నువ్వు పెద్ద విలన్‌వని విన్నా.. కానీ నా గేమ్‌లో నేనేరా నీకు విలన్', 'ఏకే వస్తున్నాడు దారివదలండ్రా', 'వాడు భయాన్ని భయపెట్టేవాడు' వంటి సంభాషణలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి.

రెండో సారి క్యాన్సర్... భార్యకు ధైర్యం చెప్పిన హీరో



బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా సతీమణి, నటి, దర్శకురాలు తహీరా కశ్యప్ రెండోసారి క్యాన్సర్ బారిన పడ్డారు. తనకు తిరిగి రొమ్ము క్యాన్సర్ సోకినట్టు ఆమె సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఎటువంటి అవాంతరాలు ఎదురైనా ధైర్యంగా ముందుకు వెళ్లాలని తహీరా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తహీరా తన రొమ్ము క్యాన్సర్ విషయం వెల్లడించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలని కోరారు. భార్య పెట్టిన పోస్ట్‌కు వెంటనే స్పందిస్తూ 'మై హీరో' అని కామెంట్ పెట్టారు. 2018 లో ఆమెకు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చినట్లు నిర్ధారణ అయింది. ఇక అప్పటినుంచి చికిత్సలో భాగంగా జరిగే ప్రతి చర్యనీ ఆమె సోషల్ మీడియాలో పంచుకుంటూ తనలా క్యాన్సర్‌తో బాధ పడేవారికి ధైర్యాన్ని ఇచ్చారు.

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా
ప్రధాన న్యాయమూర్తిగా శ్రీదేవి

ఉమ్మడి జిల్లాల్లో పలువురు జడ్జిలు బదిలీ

ఏలూరు క్రైం, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఎస్ శ్రీదేవిని నియమిస్తూ హైకోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీదేవి ప్రస్తుతం ప్రస్తుతం విజయవాడలోని ఎంపీ, ఎమ్మెల్యేలపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణ న్యాయమూర్తిగా ఉన్నారు.

రాష్ట్రంలో 54 మంది జిల్లా జడ్జిలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తున్న ఎ వసంతిని నరసాపురం 10వ అదనపు జిల్లా జడ్జిగా నియమించారు. విజయవాడలోని 12వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి పి భాస్కర రావును ఏలూరు 1వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జిగా నియమించారు. విజయవాడలోని ఫ్యామిలీ కోర్టు కం 14వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి యు ఇందిరా ప్రియదర్శినిని ఏలూరులోని రెండో అదనపు జిల్లా సెషన్స్ జడ్జిగా నియమించారు. విశాఖపట్టణంలోని అడిషన్ ఫ్యామిలీ కోర్టు జడ్జి కె.వాణిశ్రీని ఏలూరులోని పోక్సో కోర్టు స్పెషల్ జడ్జిగా నియమించారు. ఏలూరులోని పోక్సో కోర్టు ప్రత్యేక జడ్జి ఎస్ ఉమాసునందను రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ యాక్టు కోర్టు కం పదవ అదనపు సెషన్స్ జడ్జిగా నియమించారు. ఏలూరులోని రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి పి మంగాకుమారిని విశాఖపట్టణంలోని పోక్సో కోర్టు స్పెషల్ జడ్జిగా నియమించారు. ఏలూరులోని మహిళా కోర్టు కం ఐదవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.రాజేశ్వరిని విజయవాడలోని మహిళా కోర్టు కం ఐదో అదనపు జిల్లా జడ్జిగా నియమించారు. నరసాపురంలోని పదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి పి.విజయదుర్గను విశాఖపట్టణంలోని సీబీఐ కేసుల ఒకటో అదనపు స్పెషల్ జడ్జిగా నియమించారు. కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డలోని ఐదవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఆర్‌వివిఎస్ మురళీకృష్ణను ఏలూరులోని మహిళా కోర్టు కం ఐదవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జిగా నియమించారు. ఏలూరులోని 1వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎం.సునీల్ కుమార్‌ను విజయవాడలోని 12వ అదనపు జిల్లా సెషన్స్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా ఈనెల 21వ తేదీలోపు నూతన పోస్టింగులలో విధుల్లోకి చేరాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

గ్యాస్ భారం



సిలిండర్‌కు రూ.50 పెంపు
నేటి నుంచి వసూలు

ఏలూరు సిటీ / భీమవరం టౌన్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ ధరను కేంద్ర ప్రభుత్వం పెంచింది. ఒక్కొక్క గ్యాస్ సిలిండర్‌పై రూ.50 పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సోమవారం అర్ధరాత్రి నుంచే అమలులోకి వచ్చినా మంగళవారం నుంచి ధరలు పెరగనున్నాయి. సిలిండర్ ధర రూ. 827.50 కాగా రూ.50 పెంచడంతో రూ.877.50కి పెరగనుంది.

ఉచిత సిలిండర్‌తో ఉపశమనం

దాదాపు ఏడాదిన్నర తర్వాత గ్యాస్ ధర పెరిగింది. ఈసారి కొద్దిమంది వినియోగదారులపై మాత్రమే భారం పడనుంది. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలులో ఉండడం కొంతవరకు ఉపశమనం. గ్యాస్ సిలిండర్ తీసుకునే సమయంలో అధిక ధర చెల్లించాల్సిందే. తర్వాత ప్రభుత్వం బ్యాంకు ఖాతాల్లో సొమ్ములు జమ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచినా రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇదే తొలిసారి పెంపు అని చెప్పవచ్చు. ఏలూరు జిల్లాలో 6.45 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకం అమలు చేసిన తర్వాత దాదాపు ఈ పథకం పరిధిలోకి 4.02 లక్షల వినియోగదారులు వస్తున్నారు. ఇవిగాక సాధారణ గ్యాస్ కనెక్షన్ల వారిపై ఈ గ్యాస్ భారం పడనుంది. ఏడాది మూడు కంటే అదనంగా వినియోగించే వినియోగదారులపై ఈ గ్యాస్ భారం పడనుంది. జిల్లాలో సాధారణ గ్యాస్ కనెక్షన్లు 4,06,128 ఉండగా, ఉజ్వల కనెక్షన్లు 27,639, దీపం కనెక్షన్లు 19,212, సీఎస్ఆర్ కనెక్షన్లు 18,243 వరకు ఉన్నాయని అంచనా. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లకు కూడా ధర పెరిగిందని చెబుతున్నారు.

పశ్చిమలో రూ.3.11 కోట్ల భారం

గ్యాస్ ధర పెంపుతో పశ్చిమగోదావరి జిల్లాలో వినియోగదారులపై రూ.3.11 కోట్ల భారం పడనుంది. జిల్లాలో 6.21 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వాణిజ్య సిలండర్‌పై ధరల్లో పెంపు, తగ్గింపులు జరుగుతూనే ఉంటోంది. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలలు పూర్తి కావస్తున్న సమయంలో ఇటువంటి నిర్ణయం తీసుకోవడం ఇబ్బందే. ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లతో జిల్లాలో 5.25 లక్షల మందికి ప్రయోజనం కలుగుతోంది.

గ్యాస్‌తో పాటు డీజిల్, పెట్రోల్‌పై కూడా భారం మోపినప్పటికీ ఈ భారాన్ని కంపెనీలు భరిస్తాయని చెప్పడం వినియోగదారులకు కొంత ఊరట. రానున్న రోజుల్లో ఎటువంటి ధరలు పెంపు ఉంటుందోనని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు.

తూర్పు యడవల్లిలో శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం



పట్టాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

కామవరపుకోట, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): చిన భద్రాద్రిగా జిల్లాలో పేరొందిన తూర్పు యడవల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అళహరి శేషాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం సోమవారం సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవాన్ని వేద మంత్రోచ్చరణ, మేళతాళాలు, బాజాభజంత్రీలు, అశేష భక్తుల సమక్షంలో నిర్వహించారు. సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవంలో దివంగత మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావు సతీమణి కోటగిరి విజయకుమారి, యడవల్లి సర్పంచ్ పొన్నాల అనిత, కోటగిరి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంతం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. శ్రీరామనవమి ఉత్సవాలు సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవంతో ముగిసినట్టు అర్చకులు ప్రకటించారు.

బైరాగిమఠంలో ఘనంగా రథోత్సవం



రథం లాగుతున్న గ్రామస్తులు

పెంటపాడు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా కె.పెంటపాడు బైరాగిమఠం గోపాలస్వామి ఆంజనేయస్వామికి సోమవారం ఘనంగా రథోత్సవం నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు త్రిలోచనదాస్, పూర్ణచంద్రత్రిపాఠి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, కేరళావాయిద్యాలు, కథాకళి నృత్యాలు, విచిత్ర వేషధారణల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామి వారికి అంగరంగ వైభవంగా రథోత్సవం జరిపారు. జై శ్రీరాం నినాదాలతో చిన్నారులతో సహా పలువురు స్వామి వారి రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. భక్తి శ్రద్దలతో అరిటిగెలలు సమర్పించుకున్నారు. మంగళవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని కోనేరులో భారీ బాణసంచా వెలుగుల నడుమ స్వామి వారికి ఘనంగా తెప్పోత్సవం జరుగుతుందని ఈవో బీవీ.చంద్రశేఖర్ తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో కుంకళ్లమ్మ, కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు

కుంకుళ్లమ్మకు సామూహిక కుంకుమ పూజలు

ద్వారకాతిరుమల, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): క్షేత్రదేవతగా విరాజిల్లుతోన్న కుంకుళ్లమ్మ ఆలయంలో జరుగుతున్న వసంత నవరాత్రి ఉత్సవాలు సోమవారం జరిగిన విశేష కార్యక్రమాలతో ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం 108 మంది ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. మహిళలు ఈ పూజల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయాన్ని పరిసరాలను పుష్పమాలికలు, మామిడి తోరణాలతో అలంకరించారు. ఆతరువాత ఐదులక్షల గాజుల అలంకరణలో నిండు ముత్తైదువుగా ఉన్న అమ్మ వారికి పూజలు జరిపి పంచహారతులను సమర్పించారు. అనంతరం మహిళలతో సామూహిక కుంకుమపూజలను నిర్వహించారు. ఇలా చేయడం వల్ల మహిళలు సకల సౌభాగ్యాలతో విరాజిల్లుతారని పండితులు చెబుతున్నారు. ఆ తర్వాత ఆలయ యాగశాలలో పండితులు చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా జరిపారు.

6 నుంచి కళారంజని జాతీయ స్థాయి నాటకోత్సవాలు



నాటిక పోటీల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

భీమవరం అర్బన్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): కళారంజని జాతీయ స్థాయి నాటక పోటీలు గునుపూడిలోని ఉమా సోమేశ్వర జనార్ధన స్వామి వారి ఆవరణలో ఈ నెల 16, 17, 18 తేదీల్లో జరుగుతాయని డాక్టర్ గంధం వెంకట విశ్వేశ్వరరావు తెలిపారు. కళారంజని నాటక పోటీల బ్రోచర్‌ను సోమవారం ఆవిష్కరించారు. 13ఏళ్లుగా నాటక పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. కళారంజని వ్యవస్థాపక అధ్యక్షుడు జవ్వాది దాశరధి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయి నాటక పోటీలకు పట్టణంలోని దాతల సహకారం అందిస్తున్నారన్నారు. నాటకోత్సవాలో మూడు రోజుల పాటు ఆరు నాటికలు ప్రదర్శిస్తున్నారని అన్నారు. దీంతో పాటు రాష్ట్రంలో కళారంగంలో రచనారంగంలో నిష్ణాతులైన వారిని కళాకారులను సత్కరించనున్నామన్నారు. సంస్థ కార్యదర్శి మెంటే పూర్ణచంద్రరావు, కార్యనిర్వహణ కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న ఇతి వృత్తాలను నాటిక రూపాలుగా తయారు చేసి ప్రదర్శనలు జరుపుతున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటుజరిగే పోటీలను కళాకారులు, కళాభిమానులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీ అర్జున్ రావు, ఆక్వా శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

యర్రా నారాయణస్వామి సేవలు మరువలేనివి

కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

తాడేపల్లిగూడెం రూరల్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి యర్రా నారాయణ స్వామి సేవలు మరువలేనివని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. పెద తాడేపల్లి వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో యర్రా నారాయణస్వామి విగ్రహాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించి ఆడిటోరియం ప్రారంభించారు. వాసవి ఇంజనీరింగ్ కళాశాలతోపాటు జిల్లాలో విద్యా వ్యాప్తికి నారాయణస్వామి కృషి చేశారన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక సంఘం ద్వారా ఒకే తాటిపై నిలబడి సేవా దృక్పథంలో ముందుకెళుతున్న వాసవి యాజమాన్యాన్ని అభినందించారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పసల కనకసుందరం, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వలవల బాబ్జి, యర్రా శ్రీనివాస నవీన్, ఈతకోట తాతాజి, అయినంపూడి శ్రీదేవి, సర్పంచ్ పోతుల అన్నవరం, పరిమి రవికుమార్ తదితరులను వాసవి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు సత్కరించి జ్ఞాపికలు అందించారు.

జిల్లా అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తా

బీజేపీలో కార్యకర్త నుంచి కేంద్ర మంత్రిగా పనిచేస్తున్నానని, జిల్లా అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని శ్రీనివాస వర్మ అన్నారు. పట్టణంలో నిర్వహించిన కూటమి నాయకుల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు. ఢిల్లీ నుంచి నిధులు సమకూర్చేందుకు సహచర మంత్రులు అందరిని కలుస్తున్నట్లు తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. పట్టణంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి మేరకు తాడేపల్లిగూడెంలో వందేమాతరం రైలు ఆపేందుకు అధికారులతో మాట్లాడామన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

ఉంగుటూరు: సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి పరిరక్షణ, హిందూ రాజ్య స్థాపనకు ఛత్రపతి శివాజి వీరోచిత పోరాటం అభినందనీయమని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఉంగుటూరు మండలం ఉప్పాకపాడులో ఛత్రపతి శివాజి కమిటీ, విశ్రాంత సైనికుడు మాకా శ్రీనివాస్, శివయ్య మరికొంతమంది ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని సోమవారం వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ విక్రమ కిశోర్, నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి, అడపా శోభారాణి, పెన్మెత్స రామచంద్రరాజు, వంజరపు దుర్గారావు, నగరపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ ఇంటి మంగరాజు, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో టాస్క్
రూ. 50 లక్షలు కొట్టేశారు

ఏలూరు క్రైం, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ ఉద్యోగి తన మొబైల్ చూస్తుండగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక యాప్‌లో ఆయన మొబైల్ నెంబర్ యాడ్ చేశారు. తరువాత టాస్క్ పూర్తి చేస్తే సొమ్ములు వస్తాయని నమ్మబలకడంతో సరదాగా ఆయన టాస్క్‌లు ఆడడం మొదలు పెట్టారు. చివరకు డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేయించడం ద్వారా రూ.50 లక్షల వరకూ ఆయన సొమ్మును కాజేశారు. దీంతో ఆయన సోమవారం ఏలూరు త్రీ టౌన్ పోలీసులను ఫిర్యాదు చేశారు. ఏలూరు శనివారపుపేట రోడ్డు గవరవరం ప్రాంతానికి చెందిన జి.శ్రీనివాస్ ఒక కంపెనీలో మేనేజర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. 2024 అక్టోబర్ 30న ఒక ఇన్‌స్టాగ్రామ్ యాప్ లో టాస్కల పేరుతో సొమ్ములను వేయడం, తీయడం చేస్తూ శ్రీనివాస్ అకౌంట్ నుంచి రూ.50 లక్షలు కాజేశారు. బాధితుడి ఫిర్యాదుతో త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రేమ విఫలమై..
యువకుడి ఆత్మహత్య

పాలకొల్లు టౌన్, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) పట్టణంలోని బ్రహ్మానంద రెడ్డి కాలనీకి చెందిన బొబ్బిలి రత్న కుమార్ (17) ప్రేమ విఫలం కావడంతో గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ ఎస్ఐ బీజే ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 9వ తరగతి వరకూ చదివిన రత్న కుమార్ రోజూ వారి కూలీకి వెళుతుంటాడు. అదే కాలనీలోని ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నానని చెప్పాడు. ఆమె నిరాకరించడంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

హంతకులకు జీవిత ఖైదు

- వృద్ధురాలిపై అత్యాచారం, హత్య
- సహకరించిన మరొకరికి ఐదేళ్ల జైలు
- బీఎన్ఎస్ఎస్ చట్ట ప్రకారం రాష్ట్రంలో మొదటి తీర్పు



పోలీస్ టీమ్‌ను అభినందిస్తున్న ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

ఏలూరు క్రైం, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): పక్షవాతంతో మంచంలో పడి ఉన్న వృద్ధురాలిపై దాడి చేసి ఆపై అత్యాచారం చేసి, ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు అపహరించారు. తీవ్ర గాయాలకు గురైన ఆమె ఆసుపత్రిలో నెల రోజులపాటు చికిత్సపొందుతూ మృతి చెందింది. ఈ నేరానికి పాల్పడిన ఇద్దరిపై నేరం రుజువు కావడంతో అత్యాచారం చేసిన కేసులో ఒక్కొక్కరికి జీవితఖైదు, రూ.5 వేల జరిమానా, హత్య కేసులో ఒక్కొక్కరికి జీవిత ఖైదు, రూ.5 వేల జరిమానా, అపహరించిన బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టడానికి సహకరించిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఏలూరులోని మహిళా కోర్టు న్యాయాధికారి జి.రాజేశ్వరి సోమవారం తీర్పు చెప్పారు. నేరం జరిగిన ఎనిమిది నెలల్లో బిఎన్ఎస్ఎస్ చట్ట ప్రకారం రాష్ట్రంలోని మొదటి తీర్పు ఏలూరులోని ఐదో అదనపు జిల్లా కోర్టులో సోమవారం వెల్లడించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం పాలకొల్లు పట్టణంలోని ఒక వృద్ధురాలు (64) పక్షవాతంతో బాధపడుతూ కుమార్తె వద్ద ఉంటుంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆ వృద్ధురాలిని ఉంచి సీసీ కెమెరా ఏర్పాటుచేసి ఒక ఆయాను కూడా నియమించారు. మొదటి అంతస్తులో ఆమె కుమార్తె, అల్లుడు, పిల్లలు ఉంటున్నారు. అల్లుడు బంగారం వ్యాపారం చేస్తున్నారు. 2024 జూలై 29 మధ్యాహ్నం 2 గంటల సమయంలో వృద్ధురాలికి ఆయా భోజనం పెట్టిన అనంతరం మొదటి అంతస్తులో ఉన్న పిల్లలకు భోజనం పెట్టడానికి వెళ్లింది. అంతలో ఇద్దరు ఆగంతకులు వచ్చి ఆమెపై దాడిచేసి పక్కన ఉన్న ఇనుపరాడ్డు తీసుకుని ముఖాన్ని ఛితకబాదేశారు. పీక పిసికారు. ఆమె మెడలో బంగారు గొలుసు, చేతికి ఉన్న నాలుగు గాజులు తీసేసుకున్నారు. పక్కనే అల్మారాలో ఉన్న రూ.15 వేల నగదు, సెల్‌ఫోన్ తీసుకున్నారు. రక్తపు మడుగులో ఉన్న వృద్ధురాలిపై ఒక వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. మరో వ్యక్తి ఆమె కాళ్లు చేతులు పట్టేసుకున్నాడు. ఇవన్నీ అక్కడ సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. అలికిడికి పైన ఉన్న వారు కిందికి వచ్చేసరికి వారిద్దరూ పారిపోయారు. బాధితురాలిని రాజమండ్రి, కాకినాడలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ 2024 ఆగస్టు 29న మరణించింది. ఈ సంఘటనపై అప్పటి పాలకొల్లు టౌన్ సీఐ మంగాదేవి కేసు నమోదు చేశారు. తరువాత సీఐ కె రజనీ కుమార్ కేసు దర్యాప్తు చేశారు. ఈ నేరానికి పాల్పడిన పాత నేరస్తులు అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని నారాయణపేటకు చెందిన బొక్కా రాజు అలియాస్ రాజు, అలియాస్ ధనుష్, పాలకొల్లులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో ఉంటున్న మీసాల మావుళ్లను అరెస్టు చేశారు. వారు అపహరించిన బంగారు ఆభరణాలను రాజమండ్రికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న పాతనేరస్తుడు రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో పరిచయమైన గుజ్జుల రామకృష్ణకు ఇచ్చారు. దీంతో ఈ ముగ్గురిని సీఐ రజనీకుమార్ అరెస్టు చేశారు. ఈ కేసు ఏలూరులోని జిల్లా మహిళా కోర్టు కం ఐదో అదనపు సెషన్స్ కోర్టులో విచారణ సాగింది. నిందితులపై నేరం రుజువు కావడంతో న్యాయాధికారి రాజేశ్వరి తీర్పు చెప్పారు. నిందితుల్లో బొక్కా రాజు, మీసాల మావుళ్లపై పలు కేసులు ఉన్నాయి. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ డీవీ.రామాంజనేయులు వాదించగా ప్రాసిక్యూషన్‌కు సీఐ మంగాదేవి, పాలకొల్లు టౌన్ సీఐ కె.రజనీకుమార్, కోర్టు కానిస్టేబుల్, ఎస్ మురళి, కోర్టు లైజన్ ఆఫీసర్ ప్రదీప్‌కుమార్ సహకరించారు. ఈ సందర్భంగా కేసు ఛేదించిన సిబ్బందిని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అభినందించారు.

నేరగాళ్లపై ప్రభుత్వం ఉక్కుపాదం

మంత్రి నిమ్మల రామానాయుడు

సంచలనం కలిగించిన వృద్ధురాలిపై అత్యాచారం, దారుణ హత్య కేసును ఛేదించి, నిందితులకు శిక్ష పడేటట్లు చేసిన పోలీసులను మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. 8 నెలల్లో కేసు ఛేదించి నిందితులకు జీవిత ఖైదు పడటం రికార్డు అన్నారు. నేరాలతో గత ఐదేళ్ల రాష్ట్రం అట్టుడికి పోయిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం నేరగాళ్లపై ఉక్కుపాదం మోపుతుందని మంత్రి రామానాయుడు తెలిపారు.

క్రికెట్ బెట్టింగ్‌లో
ఐదుగురిపై కేసు

చింతలపూడి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): సీతానగరంలో క్రికెట్ బెట్టింగ్‌పై పోలీసులకు వచ్చిన సమాచారంతో దాడి చేశారు. ఈ దాడిలో బెట్టింగ్ నిర్వాహకుడితో కలిపి ఐదుగురిని పట్టుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కుటుంబరావు తెలిపారు. 2 సెల్‌ఫోన్‌లు, రూ.20 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

రైలు నుంచి జారి పడి
ఒకరి మృతి

ఏలూరు క్రైం, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): వేగంగా వెళుతున్న రైలు నుంచి జారి పడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రాజమండ్రికి చెందిన అమలపు సోమరాజు (45) హైదరాబాద్‌లో పనిచేస్తున్నారు. సాయినగర్ షిర్డి ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ నుంచి రాజమండ్రి వెళుతుండగా ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమడోలు రైల్వే స్టేషన్ వద్ద ప్రమాదవశాత్తు జారిపడి సోమవారం మృతి చెందాడు. ఏలూరు రైల్వే పోలీసులకు సమాచారం అందడంతో ఎస్ఐ పి.సైమన్ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి బంధువులకు సమాచారం ఇచ్చారు.

దోపిడీ దొంగలు ఏడుగురి అరెస్ట్

రూ.1.10 లక్షల చోరీ సొత్తు స్వాధీనం



నిందితులను చూపిస్తున్న భీమవరం డీఎస్పీ జయసూర్య

భీమవరం క్రైం, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): పని చేస్తున్న చోట యజమాని రాకపోకలను గమనించి దోపిడీకి పాల్పడ్డారు. కాళ్ళ మండలం కోలనపల్లి రాత్రివేళ ముఠాగా వచ్చి దారి కాచి నగదు దోచుకెళ్లిన పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి భీమవరం డీఎస్పీ ఆర్‌జి జయసూర్య సోమవారం వివరాలు తెలిపారు. కాళ్ళ గ్రామానికి చెందిన కోటి సుబ్బారావు ఆకివీడులో డ్రింక్‌ల కంపెనీ నడుపుతున్నాడు. అతని వద్ద ఆకివీడు మండలం దుంపగడపకు చెందిన తిరుమాని కిశోర్ పనిచేసి మానివేశాడు. ప్రస్తుతం చెరుకువాడ గ్రామానికి చెందిన పాకలపాటి నరేష్ పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా గత నెలలో కోటి సుబ్బారావు ఆకివీడులో విధులు ముగించుకుని రూ. 2 లక్షల నగదును బ్యాగులో పెట్టుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్నాడు. కోలనపల్లి గ్రామం వద్దకు వచ్చేసరికి ద్విచక్ర వాహనం ఆపి మూత్రవిసర్జన కోసం పక్కకు వెళ్లాడు. అదే సమయంలో దుంపగడపకు చెందిన తిరుమాని కిశోర్, ఆకివీడు సంత మార్కెట్‌కు చెందిన బొత్స కృష్ణ మనాయుడు (మౌళి), ఆకివీడుకు చెందిన దాసరి హరి, ఆకివీడు పెదపేటకు చెందిన మైలా జోషువా (అలియాస్ వర్మ), చెరుకువాడకు చెందిన పాకలపాటి నరేష్, మరో ఇద్దరు బాలనేరస్తులు కలిపి కోటి సుబ్బారావును కాపు కాసి బ్యాగు లాక్కుని పరారయ్యారు. ఈ నెల 4న మళ్లీ ఆ ఏడుగురు కలిసి కోటి సుబ్బారావును అడ్డగించి జేబులో ఉన్న రూ. 10 వేలు లాక్కుని పరారయ్యారు. అనంతరం నగదును పంచుకున్నారు. దీనిపై కాళ్ళ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డీఎస్పీ జయసూర్య, ఆకివీడు సిఐ జగదీశ్వరరావు ఆదేశాలతో ఎస్ఐ ఎస్.శ్రీనివాసరావు గస్తీ ముమ్మరం చేశారు. సోమవారం కాళ్ళ మండలం ఏలూరుపాడు చెక్ పోస్ట్ సమీపంలో వారు ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు బాల నేరస్తులను జువైనల్ హోమ్‌కు తరలించామని, మిగిలిన ఐదుగురిని కోర్టుకు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో ఆకివీడు సిఐ జగదీశ్వరరావు, కాళ్ళ ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల షాపుపై విజిలెన్స్ దాడి

కామవరపుకోట, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీ సూర్య ఆగ్రో ఎంటర్‌ప్రైజెస్ ఎరువుల దుకాణంలో విజిలెన్స్ అధికారి వి.రాంబాబు, రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులు సోమవారం తనిఖీ చేశారు. రికార్డులు, స్టాక్‌లను పరిశీలించారు. రాంబాబు మాట్లాడుతూ ఫారం లేని రూ.1,51,250 విలువైన 6,550 మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నట్టు గుర్తించామన్నారు. ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని రూ.91,880 విలువైన కలిగిన 24 లీటర్ల పురుగు మందులు గుర్తించినట్టు తెలిపారు. తనిఖీలో విజిలెన్స్ ఏవో జి.మీరయ్య, విజిలెన్స్ ఎస్ఐ సీహెచ్. రంజిత్‌కుమార్, మండల వ్యవసాయ శాఖాధికారి డాక్టర్ సి.పవన్‌కుమార్, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వైద్య సేవ నెట్‌వర్క్ ఆసుపత్రుల సమ్మె పాక్షికం

ఏలూరు అర్బన్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): బిల్లు చెల్లింపులో ఆలస్యాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో సేవలను నిలిపివేతకు నిర్ణయించారు. ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల నెట్‌వర్క్ అసోసియేషన్ (ఆషా) పిలుపు మేరకు చేపట్టిన సమ్మె జిల్లాలో సోమవారం పాక్షికంగా జరిగింది. జిల్లాలో ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ ఆసుపత్రులు 33 ఉండగా తొలిరోజు సమ్మెలో 11 మాత్రమే పాల్గొన్నాయి. వీటిలో అవుట్ పేషెంట్లకు వైద్యసేవలు అందిస్తూనే సంబంధిత సేవల వివరాలను ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ వెబ్‌సైట్‌లో నమోదు చేయకుండా ఆసుపత్రుల యాజమాన్యాలు తమ నిరసన తెలిపాయి. జిల్లా కేంద్రంలో ఆశ్రం, గుడ్‌సమరిటన్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులు సమ్మెకు దూరంగా ఉండడంతో రోగులకు ఇబ్బందులు కలుగలేదు. బిల్లులను త్వరితగతిన చెల్లించాలని, ఆయా వైద్యసేవలకు ప్రభుత్వం చెల్లించే చార్జీలను పెంచాలని 'ఆషా' డిమాండ్ చేస్తున్న విషయం విదితమే.

యువకుడి అదృశ్యం.. చించినాడ బ్రిడ్జిపై మోటారుసైకిల్!

యలమంచిలి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): మొగల్తూరు గ్రామానికి చెందిన యువకుడు లక్కు శేఖర్(21) మోటారుసైకిల్, సెల్‌ఫోన్, చెప్పులు చించినాడ బ్రిడ్జిపై ఉన్నాయి. ఎస్ఐ కె.గుర్రయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్న శేఖర్ ఆదివారం బయటకు వెళ్లి ఎంతకూ ఇంటికి తిరిగిరాలేదు. సోమవారం శేఖర్ కుటుంబసభ్యులకు ఫోన్‌చేసి తాను చించినాడ బ్రిడ్జి వద్ద గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పాడు. ఆ తర్వాత వెంటనే అతని ఫోన్ పనిచేయకపోవడంతో కుటుంబసభ్యులు చించినాడ చేరుకున్నారు. బ్రిడ్జిపై శేఖర్‌కు చెందిన మోటారుసైకిల్, సెల్‌ఫోన్, చెప్పులు ఉండటాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువకుడి ఆచూకీ లభించకపోవడంతో అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గుర్రయ్య తెలిపారు.

భోగ లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

పోలవరం, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : గుంజవరం ఉమా సహిత భోగలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వహకుల ఆధ్వర్యంలో అర్చకులు భస్మాభిషేకం,పంచామృత అభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహించారు. రేపల్లెవాడ, ప్రగడపల్లి, గుంజవరం, చేగొండపల్లి, గార్లగొయ్య, దొండపూడి, పోలవరం నుంచి భక్తులు తరలివచ్చారు.



రోడ్డు మధ్యలో ఆగిన లారీని పక్కకు నెట్టిన ఎమ్మెల్యే చింతమనేని

పెదపాడు : కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామం వద్ద సాంకేతిక లోపంతో రహదారి మధ్యలో లోడ్‌తో వస్తున్న లారీ సోమవారం సాంకేతికలోపంతో నిలిచిపోయింది. దీంతో ఇరువైపులా పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. అదే సమయంలో గుడివాడ నుంచి ఏలూరు వైపు వస్తున్న ఎమ్మెల్యే చింతమనేని విషయం తెలుసుకుని లారీని తన సిబ్బంది, ప్రజలతో కలిసి చింతమనేని పక్కకు నెట్టారు. అనంతరం ట్రాఫిక్‌ను దగ్గరుండి క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకున్నారు.

రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి : కలెక్టర్



ఏలూరు, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపు నిచ్చారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్)లో అంతర్జాతీయ సహకార నామసంవత్సరం సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఒకరి రక్తదానం ద్వారా ఆరుగురి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2025 సంవత్సరాన్ని ఐరాస అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిందని, ఈ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు. డాక్టర్ వరప్రసాదరావు, డీసీఎంఎస్ బీఎం వీఎస్ కృష్ణమోహన్, ఏబీఎం సుధాకరరావులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం కార్డుల పంపిణీ



కామవరపుకోట, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : గుంటుపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలకు సభ్యత్వం కార్డులను మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ నాయకులు, కార్యకర్తలకు సోమవారం పంపిణీ చేశారు. మండలంలో 13 వేల సభ్యత్వాలు పూర్తయినట్టు టీడీపీ మండలాధ్యక్షులు కిలారు సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో గుంటుపల్లి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బేతిన వెంకట్రావు, సర్పంచ్ గోరింక దాసు, ఎంపీటీసీ కంఠమనేని పుష్ప రాజ్యం, వైస్ సర్పంచ్ మోహన్‌సింగ్, టీడీపీ నాయకులు కంఠమనేని అంజిమూర్తి, సత్యనారాయణ, నూతి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ కుటుంబానికి పరామర్శ



కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

ఏలూరు అర్బన్/పెదపాడు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అత్తగారు అచ్చాయమ్మ ఇటీవల మృతిచెందిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి, మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్‌లు పెదపాడు మండలం సత్యవోలులోని జడ్పీ చైర్ పర్సన్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అచ్చాయమ్మ కుమారుడు, బీసీ నాయకుడు ఘంటా ప్రసాద్‌ను కలుసుకుని తన సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట జడ్పీటీసీ సభ్యులు కొరుకొల్లు బాబు, చిర్ల రాధయ్య, ముదుగురు సూర్యనారాయణ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు లబ్ధి

పెదపాడు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : మద్దతు ధరకు సకాలంలో అమ్ముకునేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉపయోగకరంగా ఉంటాయని దెందులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత తెలిపారు. పెదపాడు మండలం వట్లూరు, వేంపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ రామసీత సోమవారం ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ రామసీత మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతులు పండించిన ఆఖరి గింజ కొనుగోలు చేసే వరకూ కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో కొమ్మన లక్ష్మణమోహన్, ముళ్ళపూడి సాంబశివరావు, గారపాటి శ్రీనుబాబు, వేములపల్లి చంటిబాబు, తహసీల్దారు కృష్ణజ్యోతి, ఏవో ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే చింతమనేని

పెదవేగి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : ఐదేళ్ల అరాచక పాలనలో విసిగిపోయిన ప్రజలు తనపై నమ్మకంతో అధికారాన్ని కట్టబెట్టారని, అలాంటి వారి సమస్యల సత్వర పరిష్కారమే ప్రధాన లక్ష్యమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఆయన సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉప్పలపాటి శ్రీరామ్ ప్రసాద్, బొప్పన సుధాకర్, తాతా సత్యనారాయణ, మాగంటి నారాయణ ప్రసాద్, లావేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రామచంద్రకు ఎన్‌బీఏ గుర్తింపు పొడిగింపు

పెదపాడు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : వట్లూరులోని రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బీఏ) ఇచ్చిన గుర్తింపును మరో మూడేళ్లు పొడిగించినట్టు కళాశాల ఎం.డి. కె.సాయిరోహిత్ తెలిపారు.ఎండీ సాయిరోహిత్ మాట్లాడుతూ కళాశాలలో విద్యా ప్రమాణాలు, అందుబాటులో నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉంచడం, ఇతర అంశాల ప్రామాణికంగా ఎన్‌బీఏ గుర్తింపును పొడించడంతో సంతోషకరమన్నారు.

అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు : కలెక్టర్

నూజివీడు టౌన్, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్‌తో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన అర్జీలను పరిశీలించి నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కారానికి వీలుగాని అర్జీలను అందుకు గల కారణాలను స్పష్టంగా దరఖాస్తుదారుకు తెలపాలన్నారు. సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, స్పెషల్ కలెక్టర్ భాస్కర్, జడ్పీ సీఈవో కె.భీమేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో అర్జీల పరిష్కారం : డీఆర్వో



ఏలూరు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను నిర్ణీత సయయంలో పరిష్కరించాలని డీఆర్వో వి.విశ్వేశ్వరరావు సూచించారు. కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో భాగంగా అర్జీ దారుల నుంచి వినతులను ఆయన స్వీకరించారు మొత్తం 333 అర్జీలు అందాయి. ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, డీఎల్డీవో ఏబీపీవీ లక్ష్మి, కలెక్టరేట్ ఏవో ఎన్వీ నాంచారయ్యలు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో 53 అర్జీల స్వీకరణ..

ఏలూరు క్రైం : ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు జిల్లా నలుమూలల నుంచి అందిన 53 మంది ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఉపాధి హామీలో అవినీతిపై విచారణ చేపట్టాలి

ఏలూరు రూరల్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : లింగపాలెం మండలం శింగగూడెం గ్రామం గొల్లగూడెం కాలువ ఫీడర్ చానల్ చెక్‌డ్యాం నుంచి మాణికల నగేష్ తోట కాలువ వరకు చేసిన ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత సేన ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్వోకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.దేవమాత, కె.నాగేందర్, తాడిగడప భానుప్రసాద్, నారపాం రాజేశ్ పాల్గొన్నారు.

ఏలూరు టూటౌన్ సీఐగా అశోక్‌కుమార్



ఏలూరు క్రైం, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : టూటౌన్ సీఐగా కె అశోక్ కుమార్‌ను నియమిస్తూ ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు రేంజ్ టూటౌన్ సీఐ వైవి రమణను రేంజ్ వీఆర్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

తాండవిస్తున్న అపారిశుధ్యం



చింతలపూడి రోడ్డులో పేరుకుపోయిన చెత్త కుప్పలు, ట్రాక్టర్లపై తీసుకొచ్చి వేసిన బిల్డింగ్ మెటీరియల్ వేస్ట్

చింతలపూడి రోడ్డుకు ఇరువైపులా పేరుకున్న చెత్త
నగరం ఎంట్రన్స్‌లోనే పరిస్థితి అధ్వానం
ట్రాక్టర్లు, లారీలలో చెత్త డంపింగ్

ఏలూరుటూటౌన్, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): నగరంలో ఎటుచూసిన అపారిశుధ్యం తాండవిస్తోంది. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు నాయకులు సంపూర్ణ పారిశుధ్య నగరంగా తీర్చిదిద్దుతామని హామీలిచ్చారు. అయితే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచినా ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో అపారిశుధ్యంపై 'ఆంధ్రజ్యోతి'కి ఎన్నో ఫిర్యాదులొచ్చాయి.ఫిర్యాదుల మేరకు 'ఆంధ్రజ్యోతి' డివిజన్ వాచ్ కార్యక్రమం చేపట్టింది. 27వ డివిజన్‌ను పరిశీలించగా చింతలపూడి రోడ్డులో ఎఫ్‌సీఐ గొడౌన్ల వద్ద గుట్టలు గుట్టలుగా చెత్తపేరుకుపోయి చిన్నసైజు డంపింగ్‌యార్డులను తలపిస్తున్నాయి. నగరంలో ఏ బిల్డింగ్ పడగొట్టిన శిథిల వ్యర్థాలను, చెత్తను ఎఫ్‌సీఐ గొడౌన్ వద్ద రహదారిపై ఇరువైపులా ట్రాక్టర్లు, లారీలతో డంప్ చేస్తున్నారు. ఈ చెత్తపై పందులు, కుక్కలు దొర్లుతున్నాయి. కుళ్లిపోయి దోమలు అధికమై చుట్టుపక్కల నివాస ప్రాంతాలవారు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఎన్నోసార్లు మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆ చెత్తను ఎత్తివేసి శుభ్రం చేసి మరలా ఎవరు చెత్త వేయకుండా మొక్కలు నాటి గార్డెన్‌లా తయారు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా ఆ ప్రాంతం నగరానికి ఎంట్రన్స్ కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చేవారు నగరం ఎంట్రన్స్‌లోనే ఇలా ఉంటే ఇక నగరంలో పరిస్థితి ఏమిటంటూ అందరిలోనూ ఆందోళన నెలకొంది.

జరిమానా విధించాలి

విజయ్ కుమార్, కార్పొరేటర్

నగరంలో ఎంట్రన్స్‌లో ఎవరు చెత్తపోస్తున్నారో సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నగరపాలక సిబ్బంది జరిమానాలు విధించాలి. గతంలో సొంతడబ్బు ఖర్చు చేసి అంతా శుభ్రం చేయించా. అయినా అదే ప్రాంతంలో ట్రాక్టర్లతో చెత్తనుపాడేస్తున్నారు. నగర పాలక సంస్థ కమిషనర్‌తో మాట్లాడి శుభ్రం చేయించి మొక్కలునాలేలా కృషి చేస్తా.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఇప్పటికి పదిసార్లు యంత్రాల సాయంతో శుభ్రం చేయించాం. పగలు మా సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. తెల్లవారుజామున ట్రాక్టర్లు, వ్యాన్లతో తీసుకొచ్చి చెత్తను డంప్ చేస్తున్నారు. రాత్రిళ్లు సీసీ కెమెరా ఉన్నప్పటికీ రాత్రి సమయం కావడంతో చెత్తవేసే వారిని గుర్తించలేకపోతున్నాం. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ

ఏలూరు అర్బన్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ ఆరోగ్యదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు.

● చింతలపూడి : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజులపాటు వర్క్‌షాపు సోమవారం ప్రారంభించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ వర్క్‌షాపు జరుగుతుందని ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆన్‌లైన్‌లో డాక్టర్ హేమ అమెరికా నుంచి దంతక్షయం, దాని నివారణ చర్యలపై వివరించారు.

● ఉంగుటూరు : చేబ్రోలు, కాగుపాడు గ్రామాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిబ్బంది అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్యాధికారులు కలిదిండి సుబ్బరాజ వర్మ,డా.శ్రావణ్ రెడ్డి, నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు అధికారులతో సమావేశం

ఉంగుటూరు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : చంద్రన్న సోపానం ఇంటర్వ్యూలు పూర్తయిన నేపథ్యంలో వివిధ బ్యాంకర్లతో ఎంపీడీవో రాజ్ మనోజ్ సమావేశం నిర్వహించారు. సబ్సిడీ రుణాలపై సోమవారం ఉంగుటూరు, చేబ్రోలు, కాగుపాడు యూనియన్ బ్యాంకులు కైకరం, నారాయణపురం స్టేట్ బ్యాంకుల మేనేజర్లతో చర్చించారు.

బాధిత టైలర్‌కు చేయూత

ద్వారకాతిరుమల, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న షేక్ పెంటు సాహెబ్‌కు ఏపీ టైలర్స్, ద్వారకాతిరుమల రచ్చబండ గ్రూప్, ఏలూరు జిల్లా సంఘం తరపున మంజూరైన రూ.15 వేలు అందజేశారు. ద్వారకాతిరుమల వసంత నగర్ కాలనీలోని అతని ఇంటికి వెళ్లి నగదు అందజేశారు.

విద్యుత్ సరఫరాలో మార్పులు

టి.నర్సాపురం, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని 33/11 కేవీ, రాజుపోతేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ కొత్తగూడెం ఫీడర్ పరిధిలో 8 నుంచి 12వ తేదీ వరకు ఆర్‌డీఎస్ఎస్ పనులు జరుగుతున్నందున ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు జంగారెడ్డిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీపీర్‌అహ్మద్ ఖాన్ తెలిపారు. 3ఫేజ్ విద్యుత్ సప్లై సమయాలు మార్చినందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

చెస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జంగారెడ్డిగూడెం, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : పట్టణానికి చెందిన శ్రీ హంస చెస్ అకాడమీ విద్యార్థులు చెస్ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ నెల 5న ఏలూరులోని తంగెళ్లమూడి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి అండర్-7 చెస్ టోర్నమెంట్‌లో దీక్షిత ప్రథమ స్థానం, ఇషిత ద్వితీయ స్థానం సాధించినట్టు అకాడమీ కోచ్ కన్నా సూర్య నాగేశ్వరరావు తెలిపారు.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

లింగపాలెం, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): అకాల వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు. భారీ ఈదురుగాలులతో వర్షం కురుస్తుండటంతో కరెంటు స్తంబాలు, రోడ్లపై చెట్లు విరిగి పడుతున్నాయన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎక్కడైనా కరెంటు స్తంబాలు, చెట్లు విరిగిపడితే వెంటనే సహాయచర్యలు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

ఏలూరురూరల్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : పాండిచ్చేరిలో ఈ నెల 9 నుంచి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి 40వ యూత్ అండర్-16 బాస్కెట్‌బాల్ చాంపియన్ షిప్‌కు ఏలూరు క్రీడాకారులు ఎ.రుత్విక, ఎం.సోమశేఖర్‌లు ఎంపికయ్యారని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణారెడ్డి, గవ్వా శ్రీనివాసరావు తెలిపారు.

లైంగిక వేధింపులపై ఫిర్యాదు

లింగపాలెం, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): మండలంలో ఓ గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు వేధిస్తున్నాడంటూ ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కె.వెంకన్న తెలిపారు. యువతి (20)పై తప్పుడు ప్రచారం చేస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్టు ఫిర్యాదు అందిందని ఎస్ఐ తెలిపారు.

బాలికపై ఆర్ఎంపీ వైద్యుడి లైంగిక దాడి

ఏలూరు క్రైం, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : ఏలూరు జిల్లాలోని ఓ బాలికపై ఆర్ఎంపీ వైద్యుడు లైంగిక దాడికి పాల్పడినట్టు సోమవారం రాత్రి ఏలూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు అందింది. రామానగర్‌కు చెందిన యేళ్ల రత్న ప్రసాద్(56) ఆర్ఎంపీ వైద్యునిగా పనిచేస్తున్నాడు. ఒక బాలిక(8)కు మాయమాటలు చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడటంతో బాలిక అతని చెర నుంచి తప్పించుకుంది. జరిగిన విషయం ఇంటి వద్ద చెప్పడంతో సోమవారం రాత్రి కుటుంబ సభ్యులు వచ్చి ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వెంటనే ఆర్ఎంపీ వైద్యుడు రత్న ప్రసాద్‌పై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మిగులు నిధుల బదలాయింపు

ఏలూరు అర్బన్, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : నిధుల లేమితో కొన్ని పాఠశాలల్లో నాడు-నేడు పథకం పనులు నిలిచిపోగా, మరికొన్నింటిలో అవసరానికి మించి నిధులున్నట్టు గుర్తించారు. సమగ్రశిక్ష రాష్ట్ర ఉన్నతాధికారులు జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఎక్కడైనా పాఠశాలలో అదనపు నిధులుంటే వాటిని నిధుల ఆవశ్యకతవున్న పాఠశాలలకు బదలాయించి ఆయా పనులు పూర్తి చేసే బాధ్యతపై ఎంఈవోలకు, హెచ్ఎంలకు వివరించారు. ఏలూరు జిల్లాలో గత ప్రభుత్వంలో 670 పాఠశాలలు నాడు-నేడు పథకాన్ని వినియోగించుకోగా, ఆయా పాఠశాలల్లో జరిగిన పనులు, నిధులలేమితో ఇంకా పెండింగ్‌లో ఉన్న పనుల స్థితిగతులతో కూడిన సమగ్రవివరాలతో మండలాలవారీగా నివేదికలను బుధవారం సాయంత్రంలోగా జిల్లా కార్యాలయానికి పంపాలని ఏపీసీ పంకజ్ కుమార్ ఆదేశించారు. ఈ వివరాల నమోదుకు మొత్తం 53రకాల కాలమ్స్‌తో కూడిన ఫార్మెట్‌ను విడుదల చేశారు.ఆయా పాఠశాలల్లో మిగులుగా ఉన్న నిధులతో వాటర్‌ప్లాంట్లు, సిమెంట్, ఇసుక, ఇంటర్నెట్ సదుపాయం, పెయింటింగ్ పనులు, మైనర్ రిపేర్లు, తదితర పనులకు నిధులు బదలాయించి, అసంపూర్తిగావున్న పనులన్నింటినీ వేసవి సెలవుల్లో ముగించేలా ప్రయత్నిస్తున్నారు.



కేంద్ర మంత్రితో చర్చిస్తున్న ఎంపీ మహేశ్ కుమార్

సమస్యలు పరిష్కరించండి : ఎంపీ


ఏలూరుటూటౌన్, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి సమస్యలు పరిష్కరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కారికి ఎంపీ మహేశ్ కుమార్ విన్నవించారు. డిల్లీలో మంత్రి గడ్కారిని కలిసి రహదారుల సమస్యలను వివరించారు. జిల్లాలో భీమడోలు, కుర్రేళ్లగూడెం, పూళ్ల, కైకరం, చేబ్రోలు, నారాయణపురం గ్రామాల వద్ద గుర్తించిన ఏడు బ్లైండ్ స్పాట్‌ల వద్ద ప్రమాదాల నివారణకు ఫ్లైఓవర్లు, సబ్‌వేలు నిర్మించాలన్నారు. సీతంపేట ఫ్లైఓవర్ బాక్స్ కల్వర్టుఉంగుటూరు గ్రామంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నితిన్ గడ్కరీ రహదారి సమస్యల పరిష్కారం ప్రభుత్వ పరిశీలనలో ఉందని జవాబిచ్చారు.

బ్లాక్ మండే..

(5వ పేజీ తరువాయి)

కుదేలయ్యాయి. అన్ని మార్కెట్లు కుప్పకూలాయి. ఆ ప్రభావం భారత్‌పైన పడింది. నెల రోజుల నుంచి మదు పుదారులు భారీగా నష్టాలను చవిచూస్తున్నారు. ఈ క్రమంలో అన్ని దేశాలపైన ట్రంప్ టారీఫ్‌లు వేయడంతో రెండు రోజులుగా మార్కెట్లు కుప్పకూలుతూ వచ్చింది. దీనిపై మదుపుదారుల్లో సర్వత్రా ఆందోళన నెలకొంది. నష్టాలను మూట గట్టుకున్న వీరంతా ఉన్న స్టాక్‌ను అమ్మలా..? లేక ఉంచాలా ? అన్న దానిపై తర్జన భర్జనలు పడుతున్నారు. ట్రంప్ దెబ్బకు విషాదంలో మునిగిపోయారు.

ట్రంప్ నిర్ణయంపైనే సూచీలు



ప్రస్తుతం మార్కెట్లు ఏ దిశగా వెళతాయన్నది ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య, యుద్ధం, ఆర్థిక మాంద్యం వస్తుందన్న భయం నెల కొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ పెంచిన టారీఫ్‌లను వాయిదా వేస్తే మళ్లీ మార్కెట్‌కు పూర్వ వైభవం వస్తుంది. లేకపోతే మరింత పతనమవుతుంది. ఈ స్థాయిలో మార్కెట్ 2020 మార్చి 23న కూప్పకూలింది. మళ్లీ ఐదేళ్ల తరువాత ఇండెక్స్ పడిపోయింది.


రవికుమార్, స్టాక్ బ్రోకర్

రొయ్య విల..విల

(5వ పేజీ తరువాయి)

దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిల్వ చేసుకునే అవకాశం లేక తెగ నమ్ముకోవాల్సి వస్తోందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆకివీడు, కైకలూరు, నిడమర్రు, గణ పవరం, భీమవరం, ముదినేపల్లి ప్రాంతాల్లో వేలాది ఎకరాల చెరువుల్లో పట్టుబడికి సిద్ధంగా వున్న రొయ్యలను పట్టి మార్కెటింగ్ చేయడం ఎలా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. పట్టుబడి ఆపితే వైరస్‌తో మరింత నష్టం కలుగుతుందని, అందుకే కొన్ని ప్రాంతాల్లో ప్రస్తుత ధరలకే అమ్మేస్తున్నారు.

పర్యవేక్షణ అవసరం



ప్రస్తుత తరుణంలో రైతులు నష్టపోకుండా ప్రభుత్వం పర్యవేక్షించాలి. ధరలు తగ్గకుండా, గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలి. ట్రేడర్స్, ఏజెన్సీలపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. కోల్డ్ స్టోరేజీలు నిర్మించి, రైతుల ఇబ్బందులు తొలగించాలి.

అల్లాడి బాలాజీ, ఆక్వా రైతు, చినకాపవరం



దాతను సత్కరిస్తున్న అధికారులు, కమిటీ సభ్యులు

డైనింగ్ హాల్ నిర్మాణ దాతకు సత్కారం

ఉంగుటూరు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : మండలంలోని నారాయణపురం వివేకానంద ఉన్నత పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయుడు వడ్లపట్ల నాగ భూషణం జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీధర్ విద్యార్థులకు రూ.12 లక్షలతో డైనింగ్ హాల్‌ను నిర్మించి ఇచ్చారు. ఈ సందర్భంగా సోమవారం హైస్కూల్లో తాడేపల్లిగూడెం డి.వై.ఈ.వో. నిమ్మగడ్డ రవీంద్ర భారతి, సర్పంచ్ దిడ్ల అలకనంద, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు షేక్ మీరా సాహెబ్, విద్యా కమిటీ సభ్యులు నిర్మాణదాత శ్రీధర్‌ను సత్కరించారు.

ఆటో నగర్‌లో స్థలాలు కేటాయించాలి

ఏలూరు రూరల్, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : అర్హులైన ఆటోమొబైల్ వృత్తిదారులకు ఆటోనగర్‌లో స్థలాలు కేటాయించాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ది ఏలూరు ఆల్‌ట్రేడ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఆటో నగర్‌లో స్థలాలివ్వాలని, ఏలూరులో షెడ్లు నిర్వహించుకుంటున్న వారిపై మునిసిపల్ అధికారుల వేధింపులు ఆపాలని ఫైర్‌స్టేషన్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు.

ఎక్కడ చూసిన అపారిశుధ్యమే

ఏలూరు టూటౌన్, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): నగరంలో ఎక్కడ చూసిన అపారిశుధ్య పరిస్థితులే కనిపిస్తున్నాయని పనితీరు మార్చుకోకుంటే వేటుతప్పదని ఎమ్మెల్యే బడేటి చంటి సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. సోమవారం 1,2 సర్కిల్స్ పరిధిలోని సచివాలయాలను ఎమ్మెల్యే చంటి ఆకస్మిక తనిఖీలు చేసి పలు సూచనలు చేశారు.



కొమ్ముగూడెంలో అసంపూర్తిగా ఉన్న ఆర్‌బీకే

అసంపూర్తిగా రైతు సేవా కేంద్రాలు

బుట్టాయగూడెం, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : రైతులకు సేవలందించడానికి నిర్మించతలపెట్టిన రైతు సేవా కేంద్రాలు(ఆర్‌బీకే) రెండు చోట్ల అసంపూర్తిగా నిలిచిపోయాయి. బుట్టాయగూడెం మండలానికి 18 ఆర్‌బీకేలను మంజూరు చేయగా 16కేంద్రాలు సేవలందిస్తున్నాయి. అయితే లక్ష్మడుగూడెం పంచాయతీ కొమ్ముగూడెంలోని రైతు సేవా కేంద్రం శ్లాబు స్థాయిలో, కోటనాగవరంలో నిర్మిస్తున్న రైతుసేవా కేంద్రం పునాదులకే పరిమితమయ్యాయి. రెండు చోట్ల ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోవడంతో రైతులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.21.50 లక్షలు ఖర్చు చేసింది. ఇదే విషయాన్ని ఐటీడీఏ ఇంజనీరింగ్ ఏఈ సత్యనారాయణ దృష్టికి తీసుకురాగా నిధుల కొరతే కారణమన్నారు. మరోవైపు బిల్లులు చెల్లిస్తే మిగిలిన పనులు పూర్తిచేస్తామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెంలో చలివేంద్రం ప్రారంభం

బుట్టాయగూడెం, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): బస్టాండ్ సెంటరులో ఏజెన్సీ శెట్టి బలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఎండలు ముదురుతున్న దృష్ట్యా మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లోను చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని దాతలు కోరుతున్నారు.జనసేన పార్టీ తరపున చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయిబాబా, తహసీల్దార్ పి.వి.చలపతిరావు, ఎంపీడీవో కె.జ్యోతి, ఏఎంవో కె.శిరమయ్య, నాయకులు పాదం కృష్ణ, కె.రామకృష్ణ, పిల్లి అరవాలరాజు, గుబ్బల సత్యం బాబు, సమ్మంగి సత్యనారాయణ పాల్గొన్నారు.

చేతిరాత పోటీలో విద్యార్థుల ప్రతిభ

ఏలూరు అర్బన్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : చేతిరాతపై తెలుగు రాష్ట్రాల్లో యూనివర్సల్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ నిర్వహించిన పోటీల్లో ఏలూరు పడమర వీధిలోని లిటిల్‌బడ్స్ స్కూలు విద్యార్థులు టి.రబ్బానికి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం, పి.జాహ్నవికి ద్వితీయస్థానం లభించాయని అకాడమీ డైరెక్టర్ సీహెచ్.పవన్‌కుమార్ తెలిపారు.

ఇంటర్వ్యూ..

పీఎం సూర్యఘర్ పథకానికి రూ. 78 వేలు రాయితీ

బి.నర్సయ్య, ఏఈ, ఏలూరు మండలం



● ప్రభుత్వం విద్యుత్ రాయితీలను అందిస్తుందా?

జవాబు : గృహ అవసరాల వినియోగదారులకు ఒక కిలో వాట్ అడిషినల్ లోడుపై 50 శాతం, పీఎం సూర్యఘర్ పథకానికి మూడు కిలోవాట్‌లకు 78 వేలు వరకు రాయితీ ఇస్తుంది.

● సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పిస్తున్నారా?

జవాబు : మండలంలో ఈ పథకంపై విద్యుత్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గృహ వినియోగదారులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని కనెక్షన్ తీసుకోవాలి.

● ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఈ పథకం అమలవుతుందా?

జవాబు : లబ్ధిదారులకు సంబంధించి మొబైల్ నెంబర్, ఆధార్, విద్యుత్ బిల్లుకు అనుసంధానం చేయడం, ఇంటి పైకప్పు సౌర పలకాలు బిగించేందుకు దరఖాస్తు చేసుకున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నాం.

● స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారా?

జవాబు : గృహాలు, కమర్షియల్, ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నాం. గ్రామాల్లో దాదాపు వంద శాతం స్మార్ట్ మీటర్లు బిగించాం.

ఏలూరు రూరల్, (ఆంధ్రజ్యోతి)



సాత్విక్‌ను అభినందిస్తున్న కోచ్‌లు

రాష్ట్రస్థాయికి సాత్విక్ ఎంపిక

ఏలూరు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఏలూరుకు చెందిన సాత్విక్ ఎంపికయ్యాడు. ఏలూరు జిల్లా చెస్ అడహక్ కమిటీ ఆధ్వర్యంలో సరస్వతి విద్యా నికేతన్ స్కూల్లో ఆదివారం జరిగిన జిల్లా అండర్-7 చెస్ పోటీల్లో చలుమూరి సాత్విక్ సత్తా చాటి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడని జిల్లా చెస్ అడహక్ కమిటీ కన్వీనర్ వాసు దేవరావు తెలిపారు. సాత్విక్‌ను లిటిల్ మాస్టర్ చెస్ అకాడమీ డైరెక్టర్ డి.లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డి.హైమాచంద్ర కుమారి అభినందించారు.

మున్సిపాల్టీల్లో ప్రమోషన్లు

ఏలూరుటూటౌన్, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థలో జూనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ముగ్గురికి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించినట్టు కమిషనర్ ఏ.భాను ప్రతాప్ తెలిపారు. నియామకపత్రాలను సోమవారం కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అందజేశారు. గత 20 సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్లుగా సేవలందిస్తున్న ఎస్‌వీవీ.రాజారావు, ఓలిపల్లి రవి, తోట మాణిక్యరావులకు ప్రమోషన్లు ఇచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ మూర్తి పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతం

ఏలూరు అర్బన్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : ఏపీ సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్య ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షల్లో భాగంగా సోమవారం జరిగిన ఫిజిక్స్ పరీక్షకు 40 మంది దరఖాస్తుచేసుకోగా 29మంది, కెమిస్ట్రీ ప్రాక్టికల్స్‌కు 40మందికి 32మంది, బయోలాజికల్ సైన్సు ప్రాక్టికల్స్‌కు 40మందికి 28 మంది విద్యార్థులు హాజరయ్యారని డీఈవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు.

జేఈఈ పరీక్ష ప్రశాంతం

ఏలూరు అర్బన్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : రెండో విడత జేఈఈ మెయిన్ పరీక్షల్లో భాగంగా సోమవారం స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ స్కూలు కేంద్రంలో ఉదయం షిఫ్టు పరీక్షకు 136మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 120మంది, మధ్యాహ్నం షిఫ్టునకు 124 మందికి 113మంది హాజరవగా మొత్తం 27 మంది గైర్హాజరైనట్టు నిర్వాహకులు తెలిపారు.

రైతులకు సూచనలివ్వండి

ఉంగుటూరు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : వాతావరణంలో మార్పుల నేపథ్యంలో కోతలకు వచ్చిన పంట విషయంలో రైతులను అప్రమత్తం చేయాలని తహసీల్దార్ పాలపర్తి రవి కుమార్ సిబ్బందికి సూచించారు.సోమవారం వి.ఆర్.వో.లతో సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచనలిచ్చారు.

నారాయణపురంలో బ్రిడ్జి కోర్సు

ఉంగుటూరు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నుంచి అడ్మిషన్లు ప్రారంభించినట్టు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బి.వి.శ్రీనివాస్ తెలిపారు. 7నుంచి 23 వరకు బ్రిడ్జి కోర్సులకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

బ్లాక్ మండే..

(5వ పేజీ తరువాయి)

కుదేలయ్యాయి. అన్ని మార్కెట్లు కుప్పకూలాయి. ఆ ప్రభావం భారత్‌పైన పడింది. నెల రోజుల నుంచి మదుపుదారులు భారీగా నష్టాలను చవిచూస్తున్నారు. ఈ క్రమంలో అన్ని దేశాలపైన ట్రంప్ టారీఫ్‌లు వేయడంతో రెండు రోజులుగా మార్కెట్లు కుప్పకూలుతూ వచ్చింది. దీనిపై మదుపుదారుల్లో సర్వత్రా ఆందోళన నెలకొంది. నష్టాలను మూట గట్టుకున్న వీరంతా ఉన్న స్టాక్‌ను అమ్మాలా..? లేక ఉంచాలా ? అన్న దానిపై తర్జన భర్జనలు పడుతున్నారు. ట్రంప్ దెబ్బకు విషాదంలో మునిగిపోయారు.

ట్రంప్ నిర్ణయం పైనే సూచీలు



ప్రస్తుతం మార్కెట్లు ఏ దిశగా వెళతాయన్నది ఎవరూ అంచనా వేయలేక పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య యుద్ధం, ఆర్థిక మాంద్యం వస్తుందన్న భయం నెలకొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ పెంచిన టారీఫ్‌లను వాయిదా వేస్తే మళ్లీ మార్కెట్‌కు పూర్వ వైభవం వస్తుంది. లేకపోతే మరింత పతనమవుతుంది. ఈ స్థాయిలో మార్కెట్ 2020 మార్చి 23న కుప్పకూలింది. మళ్లీ ఐదేళ్ల తరువాత ఇండెక్స్ ఈ స్థాయిలో పడటం ఇదే ప్రథమం.

- రవికుమార్, స్టాక్ బ్రోకర్

రొయ్య విల..విల

(5వ పేజీ తరువాయి)

దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిల్వ చేసుకునే అవకాశం లేని ఉత్పత్తి కావడంతో తెగనమ్ముకోవాల్సి వస్తోందని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఆకివీడు, కైకలూరు, నిడమర్రు, గణపవరం, భీమవరం, ముదినేపల్లి ప్రాంతాల్లో వేలాది ఎకరాల చెరువుల్లో పట్టుబడికి సిద్ధంగా వున్న రొయ్యలను పట్టి మార్కెటింగ్ చేయడం ఎలా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఎక్కువ కాలం పట్టకపోతే వైరస్ ప్రమాదంతో మరింత నష్టం కలుగుతుందని, కొన్ని ప్రాంతాల్లో రొయ్యల పట్టుబడులు నిర్వహించి ప్రస్తుత ధరలకే అమ్మేస్తున్నారు.

పర్యవేక్షణ అవసరం

రైతులు నష్టపోకుండా ప్రభుత్వం పర్యవేక్షించాలి. ధరలు తగ్గకుండా, గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలి. ట్రేడర్స్, ఏజెన్సీలపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. కోల్డ్ స్టోరేజీలు నిర్మించి, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి.

- అల్లాడి బాలాజీ ఆక్వా రైతు చినకాపవరం

భూసారంతో అధిక దిగుబడులు

కైకలూరు, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): పంట దిగుబడులు అధికంగా సాధించేందుకు భూమిని సారవంతం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆర్.దివ్య అన్నారు. సోమవారం కైకలూరు మండలం తామరకొల్లులో రైతుసేవా కేంద్రం వద్ద నవధాన్యాల విత్తనాల కిట్లను పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవిలో భూముల సారవంతం చేసుకునేందుకు పచ్చిరొట్ట పైర్లను పెంచడం అవసరమన్నారు. మొదటి విడతగా 300 కిట్లను వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సర్పంచ్ భట్రాజు శివాజీ, గ్రామవ్యవసాయ అధికారులు గోపినాథ్, కాగిత జేజే శ్రీనివాస్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అహోబలరావు, గంగాభవానీ, నాగలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



నవధాన్యాల విత్తనాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ భట్రాజు శివాజీ

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి

కైకలూరు, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం తెలపడంతో మైనార్టీల్లో అభద్రత భావం నెలకొందని ముస్లింలకు అన్యాయం జరిగితే తమ పార్టీ పదవులకు సైతం రాజీనామా చేస్తామని కైకలూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎండీ జానీ అన్నారు. సోమవారం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలో నియోజకవర్గంలో ముస్లీం మైనార్టీలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ముస్లింలకు అన్యాయం జరిగితే తమ పార్టీ సహించదని ముస్లింల సంక్షేమాన్ని కోరుకునేది తెలుగుదేశం పార్టీ అన్నారు. సవరణ బిల్లును రద్దు చేయాలని కోరారు. రకీబా, రఫీబాషా, బాషీద్, గఫూర్‌ఖాన్, అస్లాం, బషీరుద్దీన్, సుభానీ, తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో పాల్గొన్న ముస్లింలు

అక్రమంగా చేపల పట్టుబడులు

పోలీసులకు ఫిర్యాదు

ముదినేపల్లి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : వైవాక పరిధిలోని అసైన్డ్ భూముల్లో పట్టాలు పొంది పేదలు తవ్వుకున్న చెరువుల్లో కొంత మంది అక్రమంగా చేపలు పడుతున్నట్లు ముదినేపల్లి పోలీసులకు ఫిర్యాదు అందింది. సోమవారం సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలోని చెరువుల్లో పట్టుబడులు నిర్వహిస్తుండగా ఆ భూముల్లో పట్టాలు పొందిన శీలం అబ్రహం 100 కాల్ ద్వారా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేశాడు. ముదినేపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి పోలీస్ సిబ్బంది వచ్చి వివరాలు సేకరించారు. చెరువుల్లో చేపల పట్టుబడులకు కుర్మా లుక్సస్, పెయ్యల మోషే, బంగార్రాజు, దాసరి పండు, శ్రీధర్, నిమ్మ ప్రసాద్, సామియేలు ప్రధాన కారకులని సోమవారం సాయంత్రం అబ్రహం పోలీసులకు ఫిర్యాదు అందజేశాడు.



వైవాకలో అసైన్డ్ భూముల్లో చేపల పట్టుబడులు

వైభవంగా కోదండ రాముడి రథోత్సవం

ముదినేపల్లి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో సీతారాముల గ్రామోత్సవాలను వైభవంగా నిర్వహించారు. సింగరాయపాలెం బావాజీ మఠంలో ఉన్న కోదండ రామస్వామి ఆలయంలో మహాపూర్ణాహుతి, చక్ర స్నానం, వసంతోత్సవం నిర్వహించిన అనంతరం స్వామివార్ల రథోత్సవం వైభవంగా జరిగింది. ఈవో పి.యేసునాయుడు ఆధ్వర్యంలో అర్చకుడు ఆచారి రంగనాథాచార్యులు రథోత్సవ పూజలు నిర్వహించారు. ముదినేపల్లి, పెదపాలపర్రు, పెదగొన్నూరు, చేవూరుపాలెం, బొమ్మినంపాడు, వాడవల్లిలో సీతారామస్వామి గ్రామోత్సవాలను నిర్వహించారు.



సింగరాయపాలెం బావాజీ మఠంలో కోదండ రాముడికి పూజలు

పెదలంక కాల్వ పూడికతీత పూర్తిచేయాలి

కలిదిండి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): పెదలంక కాల్వ పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ డీఈఈ శిరీష అన్నారు. సోమవారం పెదలంకలో రూ.3.8 లక్షలతో చేపట్టిన కాల్వ పూడికతీత పనులను డీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వరరావుతో కలసి ప్రారంభించారు. లంక గ్రామాలకు తాగునీటి వంతు ఈ నెల 15న విడుదల చేస్తామని అప్పటి లోగా కాల్వ పూడిక తవ్వకం పనులు పూర్తి చేయాలన్నారు. నాలుగు కిలోమీటర్ల మేర కాల్వ పూడిక తవ్వకం పనులు త్వరితగతిన పూర్తి కావాలంటే రెండు ఎక్స్‌కవేటర్లను ఉపయోగించాలని రైతులు కోరుతున్నారు. ఇరిగేషన్ ఏఈఈ ఫణికుమార్, నీటిసంఘం అధ్యక్షుడు సూర్యనారాయణరాజు, ఎత్తిపోతల కమిటీ చైర్మన్ వేగిరెడ్డి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మి

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

» సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మి

కలిదిండి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ శ్రద్ధ వహించాలని కైకలూరు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వి.లక్ష్మి అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలిదిండి పంచాయతీ కార్యాలయంలో ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతీ రోజు అరగంట పాటు వాకింగ్ చేయడం అలవర్చుకోవాలన్నారు. మానసికంగా కుంగి బాధపడుతున్న వారిని గుర్తించి తమ దృష్టికి తీసుకొస్తే మానసిక వైద్యులతో చికిత్స చేయించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. తహసీల్దార్ రామకృష్ణ, న్యాయ వాదులు పవన్ కాంత్, అలేఖ్య, హేమంత్, ఎల్.రామకృష్ణ, సర్పంచ్ మారు తి ప్రసన్న, పంచాయతీ ఈవో ఉదయ్ కుమార్, వైద్యాధికారులు, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ పాల్గొన్నారు. కలిదిండిలో సోమవారం వైద్యాధికారులు, ఆశావర్కర్లు ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు జాహ్నవి, హేమంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

» భర్త వేధింపులే కారణమని తండ్రి ఫిర్యాదు

ముదినేపల్లి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ యువకుడు పుట్టింటి నుంచి సొమ్ము తెమ్మని పదేపదే పెడుతున్న వేధింపులను తట్టుకోలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. వడాలికి చెందిన బెజవాడ అనిల్‌కుమార్ అదే గ్రామానికి చెందిన తనుశ్రీని రెండు సంవత్సరాల క్రితం ప్రేమించి బలవంతంగా తీసుకువెళ్లి పెళ్లి చేసుకున్నాడు. మైనార్టీ తీరని తనుశ్రీని వివాహం చేసుకున్నందుకు అప్పట్లో ముదినేపల్లి పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. కోర్టు విధించిన రిమాండ్ నుంచి తిరిగి వచ్చాక అప్పటికి మైనార్టీ తీరిన తనుశ్రీని వివాహం చేసుకుని అదే గ్రామంలో నివాసం ఉంటున్నాడు. కొంతకాలం క్రితం అనిల్ కుమార్ తనకు రూ. 20 వేలు అవసరమని పుట్టింటి నుంచి తీసుకురమ్మని గతంలో తనపై పెట్టిన కేసులను విరమించుకోవాలని చెప్పమంటూ తరచు తనుశ్రీని వేధిస్తున్నాడు.భర్త వేధింపులు తట్టుకోలేక సోమవారం ఉదయం తమ ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తనుశ్రీ తండ్రి తిరపతయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డీఎస్పీ ఆధ్వర్యంలో సీఐ రవికుమార్, ఎస్ఐ వీరభద్రరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ పవన్‌కుమార్ పంచనామా నిర్వహించారు. తనుశ్రీ భర్త అనిల్‌కుమార్ పరారీలో ఉన్నాడు.



ఘటనాస్థలిని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐ రవికుమార్... (ఇన్‌సెట్‌లో) తనుశ్రీ మృతదేహం

చలివేంద్రం ప్రారంభం

ముదినేపల్లి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ చలివేంద్రం ప్రారంభించారు. టీడీపీ నాయకులు కోడూరు శేషుబాబు, ఉపసర్పంచ్ ఈడే సుధాకర్, మాజీ సర్పంచ్ పామర్తి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి జి.రమేష్, సచివాలయ -2 కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వీరంగం..యువకుల అరెస్టు

ముదినేపల్లి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : ఊటుకూరులో ఆదివారం రాత్రి మద్యం మత్తులో వీరంగం సృష్టించి పోలీసులపై తిరగబడి భయానక పరిస్థితులు కల్పించిన ఇద్దరు యువకులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. గ్రామానికి చెందిన పోసిన సురేష్ అతని స్నేహితుడు పెదగొన్నూరుకు చెందిన బత్తుల హరీష్ మద్యం తాగి అదే గ్రామానికి చెందిన గూడవల్లి శ్రీనివాసరావుతో ఉన్న పాతగొడవల నేపథ్యంలో అల్లరి చేయడమే కాక అక్కడికి వెళ్లిన పోలీస్ సిబ్బందిపై తిరగబడ్డారు. ఎస్ఐ వీరభద్రరావు వారిద్దరిని అరెస్టు చేశారు. నిందితులను కైకలూరు కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారు.

గ్రామస్థాయి నుంచి మాలమహానాడు కమిటీలు

రాష్ట్ర అధ్యక్షుడు బాబూరావు

ముదినేపల్లి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): మాలల హక్కుల పరిరక్షణకు గ్రామస్థాయి నుంచి మాల మహానాడు కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు సేవా నాగ జగన్ బాబూరావు తెలిపారు. ముదినేపల్లిలోని దళిత సంఘాల కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో మాలమహానాడు కదిలింది మండల శాఖ మహిళా అధ్యక్షురాలిగా భూపతి సునీత, ముదినేపల్లి మండల ఉపాధ్యక్షురాలిగా సేవా క్రాంతి రేఖకు ఆయన నియామక పత్రాలు అందజేశారు.బాబూరావు మాట్లాడుతూ మండల, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసి మాలలకు అన్ని రంగాల్లోను న్యాయం జరిగేందుకు కృషి చేస్తామన్నారు. నాయకులు గరికముక్కు రాజేష్, భూపతి అశోక్, రేమల్లె ప్రసాద్, ఉమ్మిత రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టగుంటలో ఉపాధి పనులు ప్రారంభం

కలిదిండి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం గ్రామీణుల పాలిట వరమని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మట్టగుంటలో ఉపాధి పనులను ప్రారంభించారు. వేసవిలో కూలీలు వలసలు వెళ్లకుండా ఉపాధి పథకం దోహదపడుతుందన్నారు. కూలీలు ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి నాయకులు తిరుమాని పాండురంగారావు, కోకా సుజాత, బళ్లా రాజు, దున్న సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ కొల్లాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



చనుబండలో అన్నసమారాధన ప్రారంభిస్తున్న ప్రముఖులు

అపర భద్రాద్రి చనుబండలో భారీ అన్న సమారాధన

చాట్రాయి, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): అపరభద్రాద్రి చనుబండ కోదండరామస్వామి ఆలయంలో అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తుల భారీగా తరలివచ్చి స్వామిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. దేశిరెడ్డి రాఘవరెడ్డి, పుచ్చకాల నోబుల్ రెడ్డి, ఆలయ ధర్మకర్త పి.చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

మొక్కజొన్న చొప్పకు నిప్పు.. పాక్షికంగా పంట కాలి రైతుకు నష్టం

చాట్రాయి, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): చాట్రాయిలో గుర్తు తెలియని వ్యక్తులు మొక్కజొన్న చొప్పకు నిప్పు పెట్టడంతో గుట్టలుగా పోసిన మొక్కజొన్న కండెలు పాక్షికంగా కాలిపోయాయి. పంట కాలుతున్న విషయం తనకు తెలియడంతో వెంటనే మంటలు ఆర్పి కొంత పంట కాపాడుకోగలిగానని, సుమారు రూ 30 వేలు వరకు నష్టం వాటిల్లిందని రైతు పుల్లారావు చెప్పారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని పుల్లారావు కోరారు.



ఆత్మహత్య చేసుకున్న రైతుల రుణాలు మాఫీ చెయ్యాలి

చాట్రాయి, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చెయ్యాలని కోరుతూ నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు వినతిపత్రం అందజేశారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు పచ్చిరొట్ట విత్తనాలు 75 శాతం సబ్సిడీపై మే నెల మొదటి వారంలో రైతులకు పంపిణీ చేశాలా చర్యలు తీసుకోవాలని మరో వినతిపత్రం అందజేసినట్లు లక్ష్మణరావు చెప్పారు.

సీఎం చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలి

ఆగిరిపల్లి ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన విజ యవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ నెల 11న ఆగిరిపల్లిలో చంద్రబాబు పర్య టన నేపథ్యంలో పొన్నం కళ్యాణం మండపంలో ఎన్డీఏ కూటమి నాయకులు సోమవారం సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో చిట్నేని శివ రామక్రిష్ణ, మడుపల్లి గోపాల క్రిష్ణ, నక్కన బోయిన వేణు, నేరును సతీష్, మాదల సత్య కుమార్, పామర్తి నరసయ్య పాల్గొన్నారు



సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న నాయకులు

పశువులకు తాగునీరు

ముసునూరు, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు, జీవాలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం నూతనంగా నీటి తొట్టెల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని టీడీపీ నాయకులు లక్కపాము కాంతరావు, నక్కా చెన్నారావు అన్నారు. లోపూడిలో ఉపాధి హామీ పథకంలో నీటి తొట్టి నిర్మాణానికి మార్కింగ్ చేసి, పనులను సోమవారం ప్రారంభించారు. త్వరలో నీటితొట్టి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.వెంకయ్య, వెంకటరత్నం, రాంబాబు, కృష్ణ, రామ్మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం



సమస్యలు వింటున్న కలెక్టర్ వెట్రిసెల్వి

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

నూజివీడు టౌన్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్‌తో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన అర్జీలను పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కారానికి వీలుగాని అర్జీలను అందుకు గల కారణాలను స్పష్టంగా దరఖాస్తుదారుకు తెలపాలన్నారు. సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, స్పెషల్ కలెక్టర్ భాస్కర్, జడ్పీ సీఈవో కె.భీమేశ్వరరావు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

నూజివీడు ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శారీరక రుగ్మతల నుంచి బయటపడవచ్చని ఒకటో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వి.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నూజివీడు ఏరియా ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రోగుల గర్భిణులు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఆయన సూచించారు. చట్టపరంగా రోగులకు అందిస్తున్న రక్షణను ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గోపినాథ్ ఏరియా ఆసుపత్రి సూపరెంట్ నరేంద్ర సింగ్ పాల్గొన్నారు.

రోడ్ల వెంట చెత్త తొలగింపు

చాట్రాయి, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని పోలవరంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్తను ఎత్తి సంపద తయారీ కేంద్రానికి తరలించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయడం వలన అపరిశుభ్రత తాండవించి రోగాలు ప్రబలుతాయని, తడి పొడి వేరువేరుగా ప్లాస్టిక్ డబ్బాలలో ఉంచి చెత్త బండిలో వేయాలని ప్రజలకు పంచాయతీ కార్యదర్శి నాగరాజు అవగాహన కల్పించారు.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	123, 132, 143
చికెన్ విత్ స్కిన్	230
చికెన్ స్కిన్‌లెస్	240
నెక్ కోడి గుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.475	

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

ఎస్పీ కేపీఎస్.కిశోర్



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ కిశోర్

నూజివీడు టౌన్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఎస్పీ కేపీఎస్.కిశోర్ తెలిపారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఆయన తనిఖీ చేశారు. గంజాయి బ్యాచ్, బెట్టింగ్, ఆగంతకులను విడిచి పెట్టే ప్రసక్తి లేదన్నారు. బహిరంగ మద్యపానం, దొంగతనాలు, దోపిడీల నివారణ చర్యలు చేపట్టామన్నారు. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి డ్రోన్‌లతో అసాంఘిక శక్తుల కదలికలకు కళ్లెం వేస్తున్నట్లు తెలిపారు. తాను బాధ్యతలు చేపట్టిన తరువాత 2010 నుంచి జరిగిన దొంగతనాలలో రికవరీలను సాధించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం కృషిని అభినందించారు. జిల్లాలో పోలీసు సిబ్బంది తక్కువగా ఉన్న మాట వాస్తవమేనని, సిబ్బంది నియామకానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వ్యాపార సంస్థలు, ఇళ్ల వద్ద, నాలుగు రోడ్లు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి చేయాలన్నారు. దీనితో క్రైం రేట్ తగ్గించవచ్చన్నారు.

ట్రిపుల్ ఐటీలో రక్షణ ఏర్పాట్లు

నూజివీడు ట్రిపుల్ ఐటీలో జరిగిన దొంగతనాలపై స్పందిస్తూ విద్యార్థులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ట్రిపుల్ ఐటీ యాజమాన్యం కూడా సకాలంలో స్పందించి తగిన ప్రణాళికలు రూపొందించి అమలు పరచాలని సూచించారు. నూజివీడు పట్టణ పరిధిలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, సీసీఎస్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. ఏళ్ల తరబడి డీఎస్పీ కార్యాలయం నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని ఎస్పీ దృష్టికి తీసుకురాగా త్వరలో నిర్మాణం పూర్తి చేయిస్తామన్నారు. పట్టణ పరిధిలో విద్యా సంస్థల వద్ద, ప్రధాన రహదారులలో బైక్‌లపై ఆకతాయిల చేష్టలతో ప్రజలు భయభ్రాంతులకు వ్యక్తం చేస్తున్నట్లు ఎస్పీ దృష్టికి తీసుకురాగా ఆకతాయిలపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని డీఎస్పీ ప్రసాద్‌కు సూచించారు.

బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



వంటశాలను తనిఖీ చేస్తున్న చైర్మన్ పంగిడియ్య

ముసునూరు, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): గురుకుల బాలికలకు నాణ్యతతో రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎస్ఎంసీ చైర్మన్ సాయిల పంగిడియ్య అన్నారు. పాఠశాలలోని వంటశాలను సోమవారం ఆయన తనిఖీ చేసి, బాలికలకు పెట్టిన ఆహారం నాణ్యతను పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న బాలికల పట్ల ఉపాధ్యాయ సిబ్బంది ప్రేమ అప్యాతలను చూపాలన్నారు. ఉత్తమ విద్యాబోధనలతో వారి భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా మోనూ ప్రకారం బాలికలకు రుచికరమైన భోజనాన్ని పెట్టాలన్నారు. ప్రిన్సిపాల్ కె.ప్రవీణ, పిడి నాగమల్లేశ్వరీ, వార్డెన్ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన పీడీ

నూజివీడు టౌన్ ఏప్రిల్7 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ప్రీస్కూల్ కార్యకలాపాలపై దృష్టి సారించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ శారద అన్నారు. నూజివీడు పట్టణంలోని వెలమపేట అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం ఆమె తనిఖీ చేశారు. అదేవిధంగా పిల్లల పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఐదేళ్ల పైబడిన విద్యార్థులకు ఆధార్ నమోదుపై దృష్టి సారించాలని అంగన్వాడీ కార్యకర్తలకు ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో సీడీపీవో ధనలక్ష్మి పాల్గొన్నారు

శివారుకు నీరు చేరేనా

నూజివీడు ఏప్రిల్7(ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పరిధిలోని థర్డ్ జోన్ శివారు ప్రాంతాలకు నీరు చేరికపై స్థానికంగా పలు అనుమానాలకు తావిస్తోంది. షెడ్యూల్ ప్రకారం మార్చి 31తో సాగునీటి విడుదలను నిలుపుదల చేయవలసి ఉండగా ఆంధ్ర ప్రాంత ప్రజా ప్రతి నిధుల కోరిక మేరకు ఏప్రిల్ 15 వరకు సాగు నీటిని అందిస్తున్నారు.ఎన్ఎస్పీ కాలువల పరిధిలోని అనధికారిక యూటీ రంధ్రాల కారణంగా సాగునీరు చివరికి చేరడం అనుమానస్పందగా మారుతోంది. నూజివీడు బ్రాంచ్ కెనాల్‌కు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా ప్రస్తుతం అనధికారిక యూటీల ద్వారా పోతున్న నీరు పోను ప్రస్తుతం 50 క్యూసెక్కులు మాత్రమే కాలువల్లో కనిపిస్తోంది నిర్ణీత గడువు ముగిసే సమయానికి శివారు ప్రాంతాలకు విడుదలైన నీటిని నూజివీడు మేజర్ వద్ద ఎన్ఎస్పీ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆలగోపాల కృష్ణ ఇతర నీటి సంఘాల ప్రతినిధులు పరిశీలించారు.

బాలికపై వీధి కుక్కల దాడి

నూజివీడు టౌన్ ఏప్రిల్7(ఆంధ్రజ్యోతి) : బత్తుల వారి గూడెంలో చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. బత్తుల వారి గూడెం గ్రామానికి చెందిన కోలవంటి మధు కుమార్తె ఐశ్వర్యపై సోమవారం వీధి కుక్క దాడి చేయడంతో గాయపడింది. బాధితురాలిని ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలందిస్తున్నారు.

నలుగురి అరెస్టు

నూజివీడు టౌన్, ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ కేసుల్లో నలుగురిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ ఎ.మస్తానయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సిద్ధార్థ నగర్ తండాకు చెందిన బనావతు పంగిదమ్మ, రెడ్డిగూడెం గ్రామానికి చెందిన భుక్యా మహేంద్ర, చాట్రాయి మండలం పోతనపల్లికి చెందిన బెల్లం వ్యాపారి వజ్రపు రాంబాబును కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

ఐదు లీటర్ల సారా పట్టివేత

ఆగిరిపల్లి ఏప్రిల్ 7(ఆంధ్రజ్యోతి) : మండలంలో ఎక్సైజ్ సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు ఇన్‌స్పెక్టర్ ఎ.మస్తానయ్య తెలిపారు. ఆగిరిపల్లి గ్రామానికి చెందిన పలగని అంజలిని అదుపులోకి తీసుకుని 5లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆమెకు సారా సరఫరా చేస్తున్న నేక్కలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మాదు రాముపై కేసు నమోదు చేసినట్లు మస్తానయ్య తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వై. ఈశ్వరరావు, ఎం.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.